జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 64 విశాఖపట్నం గురువారం 26 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

# ప్రజల్లోకి వైసీపీ నాయకత్వం..

## ఎన్నికలే టార్గెట్‌గా సామాజిక బస్సు యాత్రలు..



విజయవాడ: ఎన్నికలు దగ్గరపడుతున్నాయి.. దీంతో వచ్చే మూడు నెలలు ప్రజల్లో ఉండేలా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. పార్టీ కేడర్ మొత్తం ప్రజల్లోనే ఉండేలా జగన్ నేతృత్వంలోని వైసీపీ ఇప్పటికే ఒక షెడ్యూల్‌ను రూపొందించింది. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.. పార్టీ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలను కేడర్‌కు స్పష్టంగా వివరించారు. సీఎం జగన్ ప్రకటించిన కార్యక్రమాలను ఒక్కొక్కటిగా ఆచరణలో పెడుతున్నారు. ఇప్పటికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సిబ్బందితో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇక గడిచిన నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బస్సు యాత్రలకు సిద్ధమవుతోంది పార్టీ నాయకత్వం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద వర్గాలకు చేసిన మేలును ఈ మీటింగుల ద్వారా వివరించి ఆయా వర్గాలకు మరింత చేరువ కావాలని సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. ప్రతి రోజూ ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ.. ఇలా మూడు ప్రాంతాల్లోని ఏదో ఒక నియోజకవర్గంలో బస్సు యాత్రలు చేపట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. సామాజిక బస్సు యాత్రల పేరిట ఈ బస్సు యాత్రలు చేపట్టనున్నారు. అక్టోబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకూ విడతల వారీగా మొత్తం మూడు ప్రాంతాల్లోని 175 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టేలా పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు ఇప్పటికే సమావేశాలు నిర్వహించారు.

**యాత్రలు నక్సెస్ చేసేందుకు రంగంలోకి రీజినల్ కోఆర్డినేటర్లు..**

సామాజిక బస్సు యాత్రలు రేపటి నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ యాత్రలు దాదాపు 60 రోజుల పైగా జరిగేలా ఇప్పటికే ప్రణాళికలు పూర్తిచేశారు. మూడు ప్రాంతాల్లో మూడు టీమ్‌లు బస్సు యాత్రల్లో పాల్గొంటాయి. ఒక్కో టీమ్‌లో పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సీనియర్ నాయకులంతా ఉంటారు. ఎమ్మెల్యేలు లేదా స్థానిక సమన్వయకర్తలు ఈ బస్సు యాత్రకు అధ్యక్షత వహిస్తారు. ఒక్కోరోజు ఆ ప్రాంతంలోని అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించి అక్కడ మీటింగ్ నిర్వహించి ప్రభుత్వం చేసిన సామాజిక న్యాయం, మహిళా సాధికారత, స్కూళ్లు, ఆసుపత్రుల్లో నాడు- నేడు ద్వారా విద్యా వైద్య రంగంలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చింది..



## పోలవరం పనులను పరిశీలించిన మంత్రి అంబటి

ఏలూరు : ఏలూరు జిల్లా పోలవరంలో రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యటించారు. ప్రాజెక్టులో దిగువ కాఫర్ డ్యాం వద్ద జరుగుతున్న డి వాటరింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల మధ్య ఉన్న సీ ఫేజ్ నీటి మళ్లింపు పనులను స్వయంగా ఆయన పరిశీలించారు. మంత్రి అంబటి రాంబాబు వెంట సీఈ సుధాకర్ బాబు, ఎస్ఇ నరసింహమూర్తి ఉన్నారు.

## గాజాపై దాడికి సిద్ధం..

### ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్



జెరూసలెం : ఇజ్రాయిల్ గాజాపై దాడులను కొనసాగిస్తోంది. గాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) బుధవారం స్పష్టం చేసింది. ఐడిఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ హెర్జీ హలేవీ మీడియాతో మాట్లాడుతూ.. ఒక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నామని, దేశ దక్షిణ సరిహద్దులో ఉన్న సిబ్బంది గాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. శత్రువుపై దాడి చేయడానికి ప్రతి నిమిషాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. హమాస్ ఉగ్రవాదుల వివరాలు అందించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ కోరింది. ఉగ్రవాదుల గురించి చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, వారికి, వారి నివాసానికి రక్షణ కల్పించే బాధ్యత ఇజ్రాయెల్ తీసుకుంటుందని హామీ ఇచ్చింది. మీరు ప్రశాంతంగా బతకడంతోపాటు మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఈ మనవతా సహాయాన్ని చేయాలని స్థానికులను హెచ్చరించింది. మీ ప్రాంతంలో బంధీలుగా ఉన్నవారి వివరాలు అందించాలని పేర్కొంది. వివరాలు అందించిన వారికి నగదు బహుమతి కూడా అందిస్తామని తెలిపింది.

## పాతాల్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం..

### రెండు కోచ్‌లు పూర్తిగా దగ్ధం



లక్నో: పాతాల్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు కోచ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ నుంచి మధ్యప్రదేశ్‌లోని సోనీకి వెళ్లే పాతాల్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. ఆగ్రా-ధోల్పూర్ మధ్య భదాయి రైల్వే స్టేషన్ సమీపంలో జనరల్ కోచ్‌లో మంటలు రాజుకున్నాయి. ఈ మంటలు ఇతర కోచ్‌లకు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు.కాగా, మంటలు, పొగలు గమనించిన లోకోపైలట్లు ఆ రైలును నిలిపివేశారు. కాలుతున్న కోచ్‌లను వేరు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు గాయపడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు రైలు కోచ్‌లు మంటల్లో కాలుతున్న వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## చంద్రబాబును నిర్భందిస్తే రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్బంధించి నట్టే: నారా భువనేశ్వరి



చంద్రగిరి : రాష్ట్రం కోసం, ప్రజల కోసం రాత్రింబవళ్ళు ఆలోచించే చంద్రబాబు ను అక్రమంగా నిర్భందించడం అంటే రాష్ట్రాన్ని, న్యాయన్ని నిర్భందించడమే అని నారా భువనేశ్వరి అన్నారు. ఆమె చంద్రబాబు అరెస్ట్ ను నిరసినస్తా చంద్రగిరి మండలంలో ఈ రోజు నిజం గెలవాలి అనే పేరుతో బస్సు యాత్ర చేపట్టారు. ఆ యాత్రలో భాగంగా ఆగరాల వద్ద సాయంత్రం జరిగిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రం, ప్రజల తరువాతే కుటుంబం అని భావించి పనిచేసేవారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అయినా, విభజిత ఆంధ్రప్రదేశ్ లో అయినా ఆ కోణంలో నే అభివృద్ధి చేసుకుంటూ వెళ్ళేవారన్నారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని చేసే మంచి పనుల పై విమర్శలు వచ్చినప్పుడు తాను కూడా ఎందుకని అడిగేదాన్నని చెబుతూ తన ఆలోచనలు రేపటి గురించే అని చెప్పేవారన్నారు. ఆ క్రమంలోనే హైదరాబాద్ హై టెక్ సిటీ వంటి ఫలితాలు అందరూ చూస్తున్నారన్నారు. అటువంటి నిజాయితీ పరుడైన ప్రజా నాయకుడిని ఎటువంటి ఆధారాలు లేకుండా స్కిల్, ఔటర్ రింగ్ రోడ్డు, సైబర్ నెట్ అనే కేసుల్లో 45 రోజులుగా నిర్భంధించారని ఆరోపించారు. ఆయన్ని నిర్భందించడం అంటే న్యాయాన్ని, రాష్ట్రాన్ని నిర్భందించడమే అన్నారు. ఇటువంటి పాలకులపై ఎన్ టి ఆర్ ఇచ్చిన తెలుగువారి పౌరుషం తో బ్రిటిష్ వారిపై పోరాడిన విధంగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. నిజం గెలవాలని చాటి చెప్పాలన్నారు.

## కేంద్ర సర్కారు కేవలం ఆ ఇద్దరు వ్యాపారవేత్తలను అభివృద్ధి చేస్తోంది: ప్రియాంకాగాంధీ



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కేవలం ఇద్దరు వ్యాపారులను అభివృద్ధి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా ఎద్దేవా చేశారు. విమానాశ్రయాలు, ఓడరేవులు , ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ సర్కారు వాళ్లకే ధారాదత్తం చేస్తోందని ఆమె విమర్శించారు. దేశంలో బడా వ్యాపారులైన గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీల పేర్లను నేరుగా ప్రస్తావించకుండా వాళ్లను ఉద్దేశించి ప్రియాంకాగాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.కానీ, ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ఆ ఇద్దరు బడా వ్యాపారులు గానీ, కేంద్ర సర్కారు గానీ నిరుద్యోగుల కోసం ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడం లేదని ప్రియాంకా గాంధీ ఆరోపించారు. వాళ్లకో లక్ష్యం, ప్రణాళిక అనేవి బొత్తిగా లేకుండా పోయాయని ఆమె విమర్శించారు. మోదీ ముల్లె ఖాళీగా ఉన్నదని, కానీ ఆయన మాత్రం అనుచిత హామీలతో ఊదరగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడారని, కానీ అది పదేళ్ల తర్వాత అమలవుతుందని ప్రియాంకాగాంధీ తెలిపారు. ఆయన కుల గణన ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టు గురించి హామీ ఇచ్చిన కేంద్రం.. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు కోసం చేసేందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతోందని, కానీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని చెప్పారు.

## మా సవాల్‌కు ప్రభుత్వం స్పందించలేదు..



విజయవాడ: ఏపీలోని డిస్టలరీస్ యజమానుల వివరాలు ఇవ్వగలరా? అని వేము సవాల్ విసిరామని.. కానీ ప్రభుత్వం స్పందించ లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ బెవరెజెస్ కార్పోరేషన్ వద్ద 100కు డిస్టలరీ కంపెనీల నమోదయ్యాయని, కానీ 74 శాతం మద్యం సరఫరాను కేవలం 16 కంపెనీలే చేస్తున్నాయన్నారు. అదాన్ డిస్టలరీస్ 2019లో మొదలైందని, రూ. 1164 కోట్ల మేర మద్యం సరఫరా ఆర్డర్ అదాన్ కంపెనీకే ఉన్నాయన్నారు. అదాన్ కంపెనీ వెనుక ఎంపీ విజయసాయి రెడ్డి ఉన్నారని, ఈ రెండు కంపెనీలను అదాన్ బలవంతంగా చేజిక్కించుకుందని ఆమె ఆరోపించారు. చింతకాయల రాజేష్ , పుట్టా మహేష్ వంటి వారికి చెందిన సంస్థలను బలవంతంగా అదాన్ కంపెనీ చేజిక్కించుకుందన్నారు.ఎస్పీవై అగ్రస్ సంస్థకు రూ. 1800 కోట్ల మేర సరఫరా ఆర్డర్స్ ఉన్నాయని, ఈ సంస్థ వెనుక మిధున్ రెడ్డి ఉన్నారని పురంధరేశ్వరి ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో పెర్ల్ డిస్టలరీస్ దీన్ని సీఎం జగన్ సన్నిహితులు బలవంతం పెట్టి సబ్ లీజుకు తీసుకున్నారని విమర్శించారు.

## ఢిల్లీలో మరింత క్షీణించిన వాయునాణ్యత



న్యూఢిల్లీ : ఢిల్లీ - దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో వాయు నాణ్యతా ప్రమాణం రోజురోజుకీ క్షీణిస్తోంది. తాజాగా దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన రావణుడి దిష్టి బొమ్మల దగ్ధం, పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధంతో వాయు నాణ్యతా ప్రమాణం (ఎక్యూఐ) మరింత క్షీణించి '' పూర్ కేటగిరీ'' కి చేరినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఢిల్లీలో సగటు వాయు నాణ్యతా సూచిక (ఎక్యూఐ) ఉదయం పదిగంటలకు 238 వద్ద ఉండగా, సాయంత్రం 4 గంటలకు 220కి క్షీణించినట్లు అధికారులు తెలిపారు. దసరా ఉత్సవాలతో పాటు అనను కూల వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాలతో వరుసగా మూడోరోజు ఢిల్లీలో ఎక్యూఐ మరింత క్షీణించిందని అన్నారు. రాబోయే కొద్ది రోజుల పాటు ఎక్యూఐలో పెద్దగా మెరుగుదల కనిపించే అవకాశం లేదని పర్యవేక్షణ ఏజన్సీలు తెలిపాయి. ఘజియాబాద్‌లో ఎక్యూఐ 196, ఫరీదాబాద్‌లో 258, గురుగ్రామ్‌లో 176, నొయిడాలో 200 ఉండగా, ఢిల్లీలో రానున్న నాలుగైదు రోజులలో అత్యంత పూర్ కేటగిరీలో ఉండే అవకాశం ఉందని ఢిల్లీకి చెందిన ఎయిర్ క్వాలిటీ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ తెలిపింది. గత నెలలో ఢిల్లీలో బాణా సంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై నిషేధం విధించింది. అలాగే ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ కాలుష్య నివారణ ప్రణాళిక స్టేజ్ 2ను అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. స్టేజ్ 2 కింద ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ఫీజులు పెంచడం, సిఎన్‌జి లేదా ఎలక్ట్రిక్ బస్సులు, మెట్రో సేవలను పెంచడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధాన్ని వేగవంతం చేశారని అధికారులు పేర్కొన్నారు. ఈ సీజన్‌లో ఒకే రోజులో అత్యధికంగా 360 పంట వ్యర్థాల దగ్ధం కేసులు నమోదయ్యాయని, దీంతో మొత్తం కేసుల సంఖ్య 2,306కి చేరుకుందని అన్నారు. వరి వ్యర్థాలను తగుల బెట్టిన రైతులపై జరిమానాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు రైతులు వరిపొట్టుకు నిప్పంటించారు. దసరా రోజుల లక్షలాది రావణుని దిష్టి బొమ్మలను దగ్ధం చేసిన వారిపై , దీపావళి సందర్భంగా బాణా సంచా కాల్చిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో మూడు కోట్ల అంచనాలతో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొడాలి మాట్లాడుతూ ఎన్టీఆర్ ముందుచూపుతో ప్రభుత్వంపై ఆధారపడకుండా వాణిజ్య దుకాణాలతో కూడిన స్టేడియం నిర్మించరన్నారు. ప్రస్తుత కమిటీ మరిన్ని నిధులు సమకూరేలా నూతన కాంప్లెక్స్ నిర్మించడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి శివసుబ్రమణ్యేం(చంటి), స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, పాలడుగు రాంప్రసాద్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం: వైఎస్సార్ సిపి నేతలు



చీరాల, అక్టోబర్ 25, ప్రజాపాలన : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరమని, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఎం పీపీ గవిని శ్రీనివాసరావు, వైఎస్సార్ సిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, చీరాల పి.ఏ.ఎస్.ఎస్ అధ్యక్షులు బోయిన కేశవు లు, ఆర్.బి.కే చీరాల మండల అధ్యక్షులు కావూరి రమణా రెడ్డి లు అన్నారు.వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు సారధ్యంలో, ఆయన సూచనల మేరకు, చీరాల మండలం, చీరాలనగర్ (పాత చీరాల) గ్రామ సచివాలయంలో, నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంపీ.డీ.వో.నేతాజీ, ఏ.పి.అర్బన్ ఫైనాన్స్‌కార్పొరేషన్ డైరెక్టర్,మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైఎస్సార్ సిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, చీరాల పి.ఏ.ఎస్.ఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, ఆర్.బి.కే చీరాల మండల అధ్యక్షులు కావూరి రమణా రెడ్డి, చీరాల మండల జెసిఎస్ అధ్యక్షుడు బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, దుడ్డు మార్కు బాబు, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ ఆజాద్, పిట్టు పోలయ్య, బక్కా శివప్రసాద్ రెడ్డి, కోడూరి అంజిబాబు, బక్కా అద్దంకి రెడ్డి, బక్కా శివ నా గుల్ రెడ్డి, ముచ్చు దేవేందర్ రావు, బోయిన బాజీరెడ్డి, ఆసాది దశరథ రామిరెడ్డి, కుంచాల రత్నారెడ్డి, నంగు పుల్లా రెడ్డి, ఆసాది సాంబి శివా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ముగిసిన బతుకమ్మ ఉత్సవాలు



వేటపాలెం, అక్టోబర్ 25, ప్రజాపాలన : వేటపాలెం ఆణుమల్లిపేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద, బతుకమ్మ ఉత్సవాల వేడుకలు, అత్యంత ఘనంగా, వైభవంగా ముగిశాయి. బతుకమ్మ ఉత్సవాల ముగింపు రోజు, శ్రీ బతుకమ్మను ఊరేగింపుగా బయలుదేరి,తిరిగి మందిరానికి మహి ళలు ఎంతో తన్మయత్వంతో, భక్తి పారవశ్యంతో, నగర సంకీర్తన చేస్తూ, మంగళహారతులతో పసుపుతో అబిషేకిస్తూ, వారు అమ్మవారిని మంది రములోనికి తీసుకొని వెళ్లి, అక్కడే జెలిదిలో కలిపారు. మహిళలకు తీర్థప్రసాదాలతో పాటు, అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద, 56వ బతుకమ్మ ఉత్సవాల నిమిత్తం, తీర్థప్రసాదాలకు ప్రత్యేక సహకారం అందించిన కిరణ్ కోడూరుకి, అన్న ప్రసాదం నిమిత్తం ప్రత్యేకసహకారం అందించిన మాలేపాటి లక్ష్మీతులసి, కోడూరి ఫణి ల భక్తి సేవాభావాన్ని అభినందించి, కమిటీవారు వారికి ధన్యవాదాలు తెలి యజేశారు.బతుకమ్మ ఉత్సవాలను,అత్యంత వైభవంగా నిర్వహించేందుకు,ఉభయదాతలుగా, వివిధ ప్రోగ్రామ్స్ల నిర్వహణకు,సహకారం అందిం చిన, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అత్యద్భుతంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడంలో,కార్యక్రమాల నిర్వహణ కు విశేషకృషి చేసి, ప్రధానపాత్ర పోషించిన మహిళాసంఘం అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సెక్రటరీ అనంతలక్ష్మి, గాయత్రి, స్రవంతి, భారతి, కోటే శ్వరమ్మ, జవాజి లక్ష్మి, కోడూరి కృష్ణకుమారి, మంజుల తదితరులను పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ప్రత్యేకంగా అభి నందించారు.ఆణుమల్లి పేట ప్రాంతంలోఉన్న ముత్తైదువులకు సుహాసిని పూజ, చిన్నారులకు కుమారి(బాలిక)పూజ ప్రతిరోజునిర్వహించా రు. ఈ ఏడాది వినూత్నమైన రీతిలో, అత్యంత భక్తిశ్రద్ధలతో యువతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనటం విశేషం.

## అసమర్ధ, అరాచక, నియంతృత్వ వైసిపి ప్రభుత్వపాలనపై పోరు ఆపేదే లేదు: టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, అక్టోబర్ 25, ప్రజాపాలన : అసమర్ధ,అరాచక,నియంతృత్వ వైసిపిప్రభుత్వ పాలనపై పోరు ఆపేదే లేదని, వైసిపి కుట్రలను ప్రజ లంతా ఐక్యంగా తిప్పికొట్టాలని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. పర్చూరు మండలం దేవరపల్లి గ్రామంలో, మన పల్లె కు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా, ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఇసుక, మద్యంతోవ్యాపారం చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అన్నారు. ప్రజల రక్తమాంసాల ను పీల్చి పిప్పి చేస్తున్నముఖ్యమంత్రి, ఎన్నికల ముందు మద్య నిషేధం అమలు చేస్తానని చెప్పి, మద్యం వ్యాపారమే ఆదాయంగా తన ఖజానా నింపుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంచేసే గుంటూరు ఛానల్ పొడిగింపును, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే రద్దుచేసి, రైతులను నిండా ముంచిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో, అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను రద్దుచేసి, అమ్మ ఒడి పేరుతో పథ కం ఒక్కరికి మాత్రమే అమలు చేస్తూ, ప్రజలందరినీ మోసం చేస్తుందన్నారు. తన సొంత డబ్బులు ఇస్తున్నట్లు ప్రచారం చేస్తూ, ప్రజలందరినీ నిలువునా మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి గుణపాఠం తప్పదన్నారు. ఏదైనా అవకాశం వస్తే, చరిత్రలో నిలిచి పోయేలా పని చేయాలని, తిట్టుకునే పరిస్థితి రాకుండా చూసుకోవాలని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని వైసిపిప్రభుత్వా నికి, వైసిపి నేతలకు పరోక్షంగా హితవు పలికారు. గ్రామంలో స్థిర నివాసం ఉ ండి, తాత్కాలి కంగా చదువులు, ఉద్యోగం కోసం, వెళ్ళిన వారి ఓట్లు తొల గించేందుకు, ఇద్దరు వ్యక్తుల పేర్లతో, వందల సంఖ్యలో దర ఖాస్తులు చేసి, ఓటర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. అధికారం కోసం, రాజకీయం కోసం, కక్షలు కు ట్రలకు పాల్పడడం, చరిత్రలో క్షమించరాని నేరమన్నారు. నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, పనిచేస్తానని మీ అందరి బాధ్యత నా గుండె ల్లో ఉందన్నారు.

– అడుగడుగునా జన నీరాజనం...

దేవరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు, ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు.అడుగడుగునా పూలు చల్లుతూ, ఆప్యా యంగా ఆహ్వానించారు. తొలుత అద్దంకమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దిష్టి తీస్తూ, హార తులు ఇచ్చారు. అనంతరం ఎస్సీ కాలనీ లో పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్ధనలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన బహి రంగ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం దేవరపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి సైకో పాలన, ప్రభుత్వ అరాచక చర్యలను, ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. మహిళలు పూలు చల్లుతూ,తమ అభిమాన నేతపై అభిమానాన్ని చాటుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా జలాల పునఃపంపిణీపై రౌండ్ టేబుల్ సమావేశం




ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా జలాల పునఃపంపిణీ పై ఈనెల 25వ తేది ఉ దయం 11గంటలకు ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్ హాలులో సిపిఐ ఆధ్వర్యంలో అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కోలేకపోతుందని విమర్శించారు.1956నుండి ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ఆయా రాష్ట్ర బడ్జెట్ లలో పది శాతం పైగా కేటాయించి వినియోగిస్తే నేటి ప్రభుత్వం ఐదు శాతం లోపే కేటాయించి అందులో సగం మాత్రమే వ్యయం చేయటం విచారకరమన్నారు. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్ చివరి దశలో ఉన్నా అమలులోకి రాలేదని అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు వరదకి కొట్టుకుపోయి 18నెలలు గడుస్తున్నా మరమ్మత్తులకు నోచుకోలేదన్నారు.దాదాపు 100నదులు చిన్నవి, పెద్దవి ఉన్న ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా మారాలంటే నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి యం.ఎల్.నారాయణ, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నేత చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతు ఉద్యమనేత చుండూరు రంగారావు తదితరులు ప్రసంగించారు.

## కాన్ఫిడెన్స్...కన్ఫ్యూజన్

విజయవాడ, అక్టోబరు 25, : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు అటూ ఇటూగా ఆర్నెళ్లు టైం ఉంది. ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టడానికి ఏ రాజకీయ పార్టీకైనా ఇదే సరైన సమయం. అధికార పక్షం సంగతేమో కానీ ప్రతిపక్షాలు మాత్రం ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉన్నాయి. చివరి నిముషంలో తిమ్మిని బమ్మిని చేయగల చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారు. ఆయన ఎప్పుడు బయటకు వస్తారో ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. వారసుడు లోకేష్ ఎక్కువ కాలం ఢిల్లీ లోనే ఉంటున్నారు. చంద్రబాబు సతీమణి రంగంలోకి దిగినా జనం నుంచి అనుకున్నంత సింపతీ రావడం లేదు. రాబోయే ఎన్నికల కంటే చంద్రబాబును జైల్లో ఉండటమే తెదేపాను ఎక్కువ భయపెడుతోంది. ఆ పార్టీ పార్టీ పుణ్యకాలమంతా కోర్టుల చుట్టూ తిరగడంలోనే గడిచిపోతోంది. అధినేత ఊచలు లెక్కపెడుతుండటంతో పార్టీకి దిశా నిర్దేశం కరవైంది. లైట్లు ఆర్పేసి, సంకెళ్లు వేసుకుని, విజిల్స్ వేసి... బాగా పబ్లిసిటీ చేస్తున్నా... పార్టీకి అనుకున్నంత మైలేజీ రావడం లేదు. తెలుగుదేశంలో పొత్తు పెట్టుకుంటున్నామని జనసేన అధినేత బాహాటంగా ప్రకటించి చాలా కాలమైనా, ఇంకా తేలాల్సిన లెక్కలు చాలానే ఉన్నాయి.. పవన్ కళ్యాణ్ యాభై సీట్లు కోరుకుంటున్నారు. తెలుగుదేశం 25 దగ్గర ఆపేయొచ్చు. పవన్ తనకు బలం కావాలి అనుకుంటోంది సైకిల్ పార్టీ. అంతే తప్ప తన బలాన్ని జనసేనకు పంచాలని అనుకోవడం లేదు. పొత్తులో సీట్లు కోల్పోయే రెండు పార్టీల్లోని నాయకుల అసంతృప్తి సెగలు... ఉభయ పార్టీల విజయావకాశాల మీద ప్రభావం చూపిస్తాయి. జనసేనతో పొత్తుకు సై అన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల వరకూ వేచి చూస్తుంది. ఆ ఫలితాల మీద కమలం 'ఆంధ్ర' రాజకీయం ఆధారపడి ఉంటుంది. జనసేన, తెలుగుదేశం ఉమ్మడి కార్యాచరణ, మ్యానిఫెస్టో లాంటి అంశాల గురించి ఇప్పటి వరకూ ఎలాంటి ముందడుగూ లేదు. రాజమండ్రిలో సోమవారం జరిగిన సంయుక్త సమావేశంలో తేలిందేమీ లేదు. మరోవైపు వై నాట్ 175 అంటూ వైకాపా కార్యాచరణను సిద్ధం చేసుకుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులతో ఈ నెల 25 నుంచి బస్సు యాత్రను ప్రారంభిస్తోంది. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీల్లో తొంభై తొమ్మిది శాతం అమలు చేశామని ముఖ్యమంత్రి జగన్ చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా వైకాపాతోనే ఉంటారని ఆయనే కాకుండా, పార్టీ నేతలంతా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. వైకాపా నేతలు గెలుపు గురించి ఆలోచించడం మానేసి, రాబోయే మెజార్టీ మీదే లెక్కలు వేసుకుంటున్నారు. అంత స్థాయిలో ఉంది వాళ్ల ఆత్మవిశ్వాసం. ఐదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికలను కాన్ఫిడెంట్‌గా ఎదుర్కొంటుంటే.. ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాల విషయంలో ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉ న్నాయి. ఇదీ ఆంధ్రప్రదేశ్ రాజకీయ వైచిత్రి. ఎవర్ని నిలబెట్టాలి, ఎవర్ని పడగొట్టాలి అనే విషయంలో మాత్రం ఓటర్ మాత్రం చాలా క్లారిటీగానే ఉన్నాడు. ఆర్నెళ్లు ఆగితే ఆ విషయంలో మనకూ క్లారిటీ వస్తుంది.

## అట్రాసిటీ కేసుల నివారణకు కృషి.. విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్

దెందులూరు, : అట్రాసిటీ కేసుల నివారణకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ, పోలీస్, న్యాయ అధికారులు, సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని ఏలూరు డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ దెందులూరు జడ్పిటిసి నిట్టలీల నవకాంతం అన్నారు. జోగన్నపాలెంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యం ఎన్జీవోల సహకారంతో అట్రాసిటీ కేసుల నివారణ అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. అట్రాసిటీ చట్టాలపై ప్రతి గ్రామ శివారు ప్రాంతాల్లో విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని లీల నవకాంతం తెలిపారు.

# విశాఖ టూ సింగపూర్..

## రెడీ అవుతున్న క్రూయిజ్



విశాఖపట్టణం, అక్టోబరు 25, :జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్, సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం ఇక విహార ప్రపంచానికి కూడా సరికొత్త డెస్టినీగా అవతరించబోతోంది. అద్భుత అందాలతో పులకరింపచేసే విశాఖ నగరం మీదుగా క్రూయిజ్‌లను నడిపేందుకు అత్యంత విలాసవంతమైన క్రూయిజ్ షిప్పుల సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ముల్లోకాలను మైమరిపించే అందాలు ఉన్న విశాఖ నుంచి ప్రపంచంలోని పలు నగరాలకు క్రూయిజ్‌లను నడిపేందుకు ప్రపంచ ప్రఖ్యాత క్రూయిజ్ సంస్థ లిట్టోరల్ క్రూయిజ్స్ ఆసక్తిగా ఉంది. కేవలం ఆసక్తి మాత్రమే కాదు ఆ దిశగా కార్యాచరణలోకి కూడా దిగేసింది. ఇటీవలే అద్భుతమైన 'స్టేట్ ఆఫ్ ది ఆర్ట్'తో విశాఖలో నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మీదుగా డిసెంబర్ నుంచే తొలి సర్వీస్ ప్రారంభించేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ.విశాఖ నుంచి చెన్నైకు గతంలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణం కాక మునుపే ప్రముఖ క్రూయిజ్ షిప్ సంస్థ కార్డెలియా 11 అంతస్తులు ఉన్న విలాసవంతమైన క్రూయిజ్‌లను నడిపింది. అప్పట్లో వాటికి విపరీతమైన గిరాకీ ఉండేది. టెర్మినల్ లేకపోవడంతో పార్కింగ్‌తో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కార్డలియా తన గమ్యస్థానాలను మార్చుకుంది. దీంతో ప్రస్తుతం వస్తుందని ఆశిస్తున్న లిట్టోరల్ సంస్థ నిర్వహించనున్న క్రూయిజ్ షిప్ 10 అంతస్తుల మేర ఉండనుంది. వీటిలో 1,200 నుంచి 1,500 మంది వరకూ ప్రయాణించవచ్చు. ఫుడ్ కోర్టులు, మల్టీ కుజైన్ రెస్టారెంట్లు, విలాసవంతమైన బార్లు, ఆహ్లాదాన్ని పంచే స్పా, గొప్ప సౌండ్ సిస్టమ్స్ ఉన్న థియేటర్, అంతకుమించిన నైట్ క్లబ్, స్విమ్మింగ్ పూల్స్, ఫిట్‌నెస్ సెంటర్, కిడ్స్ ప్లే సెంటర్‌లు ఒకటేమిటి స్వర్గం అంతా అక్కడే ఉ ండబోతోందట. ఇవన్నీ ఒప్పందాల స్థాయి దాటి సేవలు ప్రారంభం అయితే మాత్రం విశాఖ ప్రతిష్ట మరోసారి అంతర్జాతీయ పటాలపై మారుమోగనుంది లిట్టోరల్ క్రూయిజ్స్ మొదట చెన్నై నుంచి సింగపూర్‌కు విలాసవంతమైన క్రూయిజ్ సేవలు అందించేందుకు సిద్ధమైంది. తొలి సర్వీసు నడిపేందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేసిన లిట్టోరల్ తాజాగా ఆ రూట్‌ను మార్పు చేసుకుని మరింత ఎనర్జిటిక్‌గా ముందుకు వస్తోంది. ఆ కొత్త రూట్ మన విశాఖ మీదుగా వెళ్లాలని నిర్ణయించుకోవడం.. దీనికి తోడు భారత్, శ్రీలంక, మాల్దీవుల్లో పర్యటించే విధంగా ప్రారంభం కానున్న మరో క్రూయిజ్ సర్వీస్ కూడా ఆ రూట్‌లో విశాఖను కూడా కలపాలని నిర్ణయించడం విశేషం. ఆయా టూరిస్ట్ క్రూయిజ్ షిప్ ప్రతినిధులు విశాఖపట్నం పోర్టు అథారిటీ అధికారులతో పాటు కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర పర్యాటక శాఖతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు కూడా కుదుర్చుకోవడం విశేషం. ఆయా క్రూయిజ్‌ల విహారానికి అవసరమైన అనుమతులు కూడా ఇచ్చేందుకు వైజాగ్ పోర్టు అంగీకారం తెలిపింది. అతి త్వరలోనే ప్రారంభం కానున్న ఈ సర్వీసుల వివరాల్ని వెల్లడించేందుకు చెన్నైకి చెందిన లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ సన్నద్ధమవుతోంది.ముంబైలో ఈనెల 17 నుంచి 19 వరకు గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ ? జీఎంఐఎస్ ? 2023 జరిగింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు జరిగాయి. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న లిట్టోరల్ క్రూయిజెస్ లిమిటెడ్ ప్రమోటర్ రాజా వైజ్‌తో పాటు చెన్నైకి చెందిన వోక్ పోర్టు అథారిటీ, ట్యుటికోరిన్ పోర్టులు పరస్పర అంగీకార ఒప్పందంపై సంతకాలు కూడా అయ్యాయి. వీటి ప్రకారం చెన్నై కేంద్రంగా విశాఖ మీదుగా రెండు క్రూయిజ్‌లు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. వాటిలో ఒకటి చెన్నై టూ సింగపూర్ వయా వైజాగ్. విశాఖలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, విశాఖ పోర్టు అథారిటీ ఇటీవలే సంయుక్తంగా నిర్మించిన ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్‌ను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ ఏడాది సెప్టెంబర్ 2న ప్రారంభించారు. ఆ అధునాతన టెర్మినల్ అందుబాటులోకి రావడంతో విశాఖ అంతర్జాతీయ డెస్టినేషన్‌గా మారింది. క్రూయిజ్‌లో విహరించేవారికి అవసరమైన అన్ని సౌకర్యాలుంటాయన్న కారణంతో ఈ సర్వీస్‌ను విశాఖ మీదుగా నడపాలని భావించినట్టు లిట్టోరల్ క్రూయిజ్ ప్రకటించడం విశేషం.జీఎంఐఎస్ ? 2023లో జరిగిన మరో ఒప్పందంలో సుమారు 1,200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్–శ్రీలంక మాల్దీవుల మధ్య మరో లగ్జరీ క్రూయిజ్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. ఈ సర్వీసును కూడా లిట్టోరల్ సంస్థనే అందివ్వనుంది. వీలైనంత త్వరగా ఈ సర్వీసు కూడా విశాఖ మీదుగా ప్రారంభించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నట్టు ఒప్పంద సంస్థ తెలిపింది.

## శ్రీశైలంలో నవంబర్ 24న నగరాల అన్నసత్రం ప్రారంభోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన వెల్లంపల్లి శ్రీవాణి, మేయర్ భాగ్యలక్ష్మి.



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ, పశ్చిమ నియోజకవర్గంలో వన్ టౌన్ లో.శ్రీశైలంలో నిర్మిస్తున్న నగరాల నిత్య అన్నదాన సత్రం ప్రారంభోత్సవం నవంబర్ 24వ తేదీన ఘనంగా నిర్వహించడం జరుగుతుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి చెప్పారు. బుధవారం శ్రీశైలంలో నగరాల సత్రం ప్రారంభోత్సవ వివరాల ఆహ్వాన పత్రికను కొత్తపేట లోని కొరగంజి ఎంక్లేవ్ లో ఉన్న శ్రీశైల క్షేత్ర భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల నగరాలు కులస్తుల నిత్య అన్నదాన వసతి సత్రం కేంద్ర కార్యాలయంలోఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి , ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నగరాల కులస్తులకు ఎంతో సహాయ సహకారాలను అందజేశారని కొనియాడారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శ్రీశైలంలో నగరాల సత్రం నిర్మాణానికి నాటి దేవాదాయ శాఖ మంత్రి హెూదాలో అర ఏకారం స్థలాన్ని కేటాయించడం ద్వారా నగరాల చిరకాల స్వప్నం నెరవేరినట్లు అయిందని అన్నారు. అన్న సత్రం కమిటీ ఫౌండర్ ,ప్రధాన కార్యదర్శి కొరగంజి జగన్నాథరావు (కె ఎస్ . జగన్) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సహాయ సహకారాలతో అర ఏకరం స్థలంలో శ్రీశైలంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టామని, కేవలం 9 నెలల కాలంలోని సత్రం ఫస్ట్ ఫేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో తొలుతగా జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమం శ్రీముఖ గ్రహీత శ్రీ శ్రీ శ్రీ గణపతి స్వామీజీ నిర్వహించారు. ఆహ్వాన పత్రికను శ్రీశైలం అన్న సత్రంకు భూరి విరాళాన్ని ఇచ్చిన దాత కొరగంజి హిమబాల , శాసనసభ్యులు వెల్లంపల్లి సతీమణి శ్రీవాణి, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అన్న సత్ర భవన నిర్మాణ దాతలైన మహిళలకు మేయర్ భాగ్యలక్ష్మి , వెల్లంపల్లి సతీమణి శ్రీవాణి చేతుల మీదుగా పసుపు, కుంకుమ, చీర, జాకెట్, గాజులు, ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరాల అన్నదాన వసతి సత్రం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోతిన వెంకటేశ్వర స్వామి, పిళ్ళా రవి, లింగిపిల్లి అప్పారావు, బంక హనుమంతరావు, లింగిపిల్లి రామకృష్ణ, బాయన శేఖర్ బాబు, పోతిన వరప్రకాష్, పిళ్ళా విజయ్ కుమార్, పిళ్ళా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండలో ఆగని నిర్మాణాలు

విశాఖపట్టణం, అక్టోబరు 25,:ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో విశాఖ నుంచి పాలనకు జగన్ సిద్ధపడుతున్నారు. తనతో పాటు యంత్రాంగాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకుగాను ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు సీఎం క్యాంప్ ఆఫీస్ కోసమేనని భావిస్తున్న రిషికొండలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు 270 కోట్ల రూపాయలతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి. అదే సమయంలో ఇది పర్యావరణానికి విఘాతానికి కలిగించే నిర్మాణాలని దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు అయ్యింది. అయినా సరే యంత్రాంగం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. శరవేగంగా పనులు జరిపిస్తోంది.రుషికొండను నాలుగు బ్లాకులుగా విభజించారు. మొత్తం 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడే సీఎం నివాసంతో పాటు కార్యాలయం ఉంటుందని పిలుస్తోంది. ప్రధానంగా విజయనగర బ్లాక్ లో సీఎం నివాసం ఉండేందుకు భవనాన్ని సిద్ధం చేస్తున్నారు. తొలుతా ఈ బ్లాక్ ను 5828 చదరపు మీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ దానిని ఇప్పుడు 3764 చదరపు మీటర్లకు కుదించారు. సముద్రానికి అభిముఖంగా ఉన్న ఈ భవనం నుంచి బీచ్ అందాలు ఆహ్లాదకరంగా కనిపిస్తాయి. ఇందులోనే రెసిడెన్షియల్ సూట్ గదులను సైతం సిద్ధం చేస్తుండడం విశేషం.కళింగ బ్లాక్ లో సీఎం కార్యాలయం కోసం వినియోగిస్తారని సమాచారం. తొలుత 5753 చదరపు మీటర్లలో దీని నిర్మించాలని నిర్ణయించారు. కానీ ఇప్పుడు 7266 చదరపు మీటర్లకు పెంచారు. ఇప్పుడున్న నాలుగు బ్లాకుల్లో ఇదే పెద్దది. మరోవైపు వేంగి బ్లాకులో 1821 చదరపు మీటర్లలో, గజపతి బ్లాక్ లో 690 చదరపు మీటర్లలో నిర్మాణాలు చేపడుతున్నారు. సీఎం నేరుగా విమానాశ్రయం నుంచి రుషికొండకు హెలికాప్టర్ ద్వారా చేరుకునేలా బీచ్ లో హెలిపాడ్ ఉపయోగిస్తారు అన్న ప్రచారం సాగుతోంది. గత ప్రభుత్వ హయాం లో హెలీ టూరిజం ద్వారా హెలిపాడ్ను నిర్మించారు. ఇప్పుడు దానినే వినియోగించనున్నారు.ఇంత చేస్తున్న ప్రభుత్వం అటువైపుగా వెళ్తున్న సామాన్యులను చుక్కలు చూపిస్తోంది. ఆ నిర్మాణాలకు సంబంధించి ఫోటోలు తీసినా అక్కడ ఉండే భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్లు తీసుకుని ఫోటోలను డిలీట్ చేస్తున్నారు. రుషికొండ చుట్టూ మూడు చెక్పోస్టులను ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు పోలీసు భద్రత కొనసాగుతోంది. అసలు రిషికొండపై చేపడుతున్న నిర్మాణాల విషయంలో ప్రభుత్వం అధికారికంగా ఇంతవరకు స్పష్టమైన ప్రకటన చేయలేదు. మరోవైపు చూస్తే ఈ నిర్మాణాలు పర్యావరణానికి విఘాతం అంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. ఒకవేళ వ్యతిరేకంగా తీర్పు వస్తే ఈ నిర్మాణాల మాటేమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

## రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం లక్ష్యం జగనన్న ఆరోగ్య సురక్ష: వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 43,45,53,54 డివిజన్లలో 4 సచివాలయలలో పరిదిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రివర్యులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు.సందర్శించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సదర్శించడంజరిగిందన్నారు.ఈ రోజు 4 సచివాలయం లో పరిదిలోజరుగుతున్నాయన్నారు.అందరికీ మంచి వైద్యం చేసి చక్కటి మందులు ఇస్తున్నట్లుతెలిపారు.మెరుగైన వైద్యంఅందిస్తున్నామన్నారు.దీర్ఘకాలిక వ్యాధులకు కూడా బరోసా ఇస్తున్నామని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధచూపుత్తున్నారన్నారు.ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు.గతంలో చంద్రబాబు ప్రవేట్ ఆసుపత్రులను పెంచి పోషించారన్నారు.నేడు ఆరోగ్య రంగానికి పెద్ద పిటవేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.అందరికీ ఇంటి ముంగిటలో వైద్య వ్యవస్థ తీసుకొచ్చాం అని అన్నారు.నిజాం గెలవాలి అని మేముకోరుతున్నాం.చంద్రబాబు అవినీతి చెయ్యలేదు అని తిరుమల వేదికగా భువనేశ్వరి చెప్పగలదా అని ప్రశ్నించారు.తప్పు చెయ్యలేదు అని చంద్రబాబు తరుపు న్యాయవాదులు చెప్పలేకపోతున్నారన్నారు.కోట్ల రూపాయలు తీసుకునే న్యాయవాదులు కూడా చంద్రబాబు పక్షాన నిలబడ లేకపోతున్నారన్నారు.స్మశానం వద్ద కూర్చొని ఎవరు చనిపోయిన వాళ్లు చంద్రబాబు కోసమే చనిపోయారు అని టీడీపీ వాళ్లు లెక్కలో రాసుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు.పేదలకు అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.స్మశానం దగ్గర లిస్ట్ తీసుకొని యాత్రలు చేసినంత మాత్రాన ఏమి లాభం లేదన్నారు.టీడీపీ పిలుపులకు ప్రజలు స్పందన కరువైందన్నారు.ప్రజల సొమ్మును దోచుకున్న చంద్రబాబు చేత కక్కిస్తాం అని తెలిపారు.టీడీపీ కి దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ మొదటే చెప్పం అని తెలిపారు.నా ప్యాకేజ్ కోసం దేనికైనా రెడీ అంటున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు.2019 లోకూడా వీళ్లంతా ఒకటే అని చెప్పం అన్నారు.తొక్క తీస్తాం అనే మాటలు ఏమి అయ్యాయనీ పవన్ కళ్యాణ్ నీ ప్రశ్నించారు.నా లాభం కోసం దేనికైనా రెడీ అంటున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని దుయ్యబట్టారు.ఎక్కడ ఎన్ని సమావేశాలు పెట్టుకున్న ఏమి అవ్వదు అని అన్నారు.పవన్ కళ్యాణ్,చంద్రబాబు,లోకేష్ నీ చిత్తు చిత్తుగా ప్రజలు ఒడిస్తారనీ పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, మైలవరపు మాధురి లావణ్య, మహాదేవు అప్పాజీరావు, అర్షద్ అకిబ్. తదితర కార్పొరేటర్లు పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు తదితరులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు నగర పాలక సంస్థ అధికారులు సచివాలయం సిబ్బంది,ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వారు. విద్యార్ధులకు పుస్తకాలు మహిళలకు చీరలు పంపిణీ



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో దసరా, విజయదశమి పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు ఘనంగా పూజలు నిర్వహించగా.. కార్యాలయంలో సంస్థ అధ్యక్షురాలు. రాజరాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో విజయదశమి పండగ పూజలు ఘనంగా నిర్వహిస్తూ వచ్చిన అతిథులు, పేద మహిళలకు, విద్యార్థులకు ప్రసాదాలు అందించి అతిథులు దాసరి దుర్గాప్రసాదరావు వారి సతీమణి మాధవి, ఎల్. శ్రీనివాసరావు, లక్ష్మీ మానస, అనంతలక్ష్మి విచ్చేసి విద్యార్థినిలకు నూతన వస్త్రాలు, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పరీక్షాటలు మరియు పేద మహిళలకు చీరలు అందించడం జరిగినది. కొంత సమయం పిల్లలతో ఆహ్లాదకరం ఆనందిస్తూ విద్యార్థులు దసరా నవరాత్రులు వాటి విశిష్ట గురించి విజయదశమి రోజున పాటించాల్సిన లక్ష్యాలు గురించి వివరించగా సంస్థ అధ్యక్షురాలు రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ మరింతగా పెంపొందించుకోవాలని సంస్కృతి సాంప్రదాయాన్ని పాటించాలని.అమాయకులైన తన బిడ్డల పట్ల చల్లని తల్లి! ఆకలి కొన్నవారి కడుపు నింపే అన్నపూర్ణ లాలించి పాలించే భ్రమరాంబ తప్పు చేస్తే దండించే దుర్గ మహిషాసురులని మర్ధించే మహంకాళి అమ్మలగన్న యమ్మ, మేటి పెద్దమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ మనలందరినీ తన ఒడిలో పెట్టుకు కాపాడాలని, మనకన్నిటా విజయాల్ని ప్రసాదించాలని కోరుతూ...అందరికీ దర్శనమిచ్చారు పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకున్నారు,

# కూటమితో... మారుతున్న అంచనాలు

రాజమండ్రి, అక్టోబరు 25, :ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. పట్టుమని ఆరు నెలల వ్యవధి కూడా లేదు. సంక్రాంతి తర్వాత ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఏపీలో పొలిటికల్ హై టెన్షన్ నెలకొంది. అధికార వైసిపి సైతం అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా రెండోసారి గెలవాలన్న కృతనిశ్చయంతో ఉంది. అటు విపక్షాలు సైతం సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ముఖ్యంగా తెలుగుదేశం, జనసేన కూటమి కట్టడంతో ఏపీలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. హోరాహోరి పోరాటం తప్పదని అంచనాలు వెలువడుతున్నాయి. అటు అధికార పక్షం సైతం ఈ కూటమిని చూసి కలవర పడుతోంది.వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలతోనే గెలుపొందుతామని జగన్ భావిస్తున్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్న దృష్ట్యా.. గుంప గుత్తిగా ఓట్లు పడతాయని అంచనా వేస్తున్నారు. అయితే తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అభివృద్ధి లేదని, చాలా వర్గాలు దగాపడ్డాయని, వారంతా వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని విపక్షాలు అంచనా వేస్తున్నాయి.అందుకే గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. విశ్లేషణలు సైతం భిన్నంగా వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీతో జనసేన కూటమి కట్టిన తర్వాత సీన్ సమూలంగా మారింది. అప్పటివరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ బలం పెంచుకునే క్రమంలో చతికిల పడింది. అయితే ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉంది. దానికి పవన్ చరిష్మ తోడు కావడంతో కూటమి గెలుపుపై నమ్మకం ఏర్పడింది. అంతులేని ప్రజా వ్యతిరేకత, పవన్ చరిష్మ,టిడిపి క్షేత్రస్థాయిలో ఉన్న బలం? కూటమికి ప్లస్ పాయింట్ గా నిలవనున్నాయి.ఇప్పటికే అధికార వైసీపీకి ఉద్యోగులు,ఉపాధ్యాయులు దూరమయ్యారు. వారంతా కూటమికి మద్దతు పలికే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు అమలు కాక.. దగా పడ్డ అన్ని వర్గాల వారు ఓటమి వైపు చూసే అవకాశం ఉంది. వైసిపి ప్రభుత్వ చర్యలతో చాలా వర్గాలు బాధితులుగా మిగిలారు. వారంతా సైతం కూటమికి జై కొట్టే పరిస్థితి ఉంది.కూటమితో ప్రధానంగా కాపు, కమ్మ సామాజిక వర్గాలు సంఘటితమయ్యే అవకాశం ఉంది. రెండు పార్టీల మధ్య ఈ సామాజిక వర్గాల ఓట్లు బదలాయింపు జరిగితే దాదాపు 70 నియోజకవర్గాల్లో కూటమి సునాయాస విజయం తప్పదని అంచనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి అభ్యర్థులు స్వీప్ చేసే అవకాశం ఉంది. అమరావతి రాజధాని ప్రభావంతో గుంటూరు, కృష్ణాజిల్లాలో వైసిపి వెనుకబడిన పరిస్థితి కనిపిస్తోంది. అటు ఉత్తరాంధ్రలో సైతం టిడిపి, జనసేనలకు సానుకూల పవనాలు కనిపిస్తున్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత మారిన పరిణామాలు సైతం కలిసి రానున్నట్లు తెలుస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా టిడిపి, జనసేన కూటమి పవర్ లోకి వచ్చే అవకాశాలు ఎక్కువ అని విశ్లేషణలు ప్రారంభమయ్యాయి

## చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు దర్శించుకున్న దగ్గుపాటి పునందేశ్వరి..

### సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ





ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల తొమ్మిదవ రోజైన శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా మధ్యాహ్నం నుంచి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ సముచిత రీతిన సత్కరించడం జరిగింది. అదే రోజు సాయంత్రం జరిగిన ఊరేగింపును సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లిఅప్పారావు,కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. దేవస్థానం ప్రాంగణంలోనీ కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభించిందని చెప్పారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం దేవస్థానం ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజిభాస్కరరావు ,కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి పార్వతమ్మ ఇంటి దగ్గర కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం





ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ 48వ డివిజన్ టి హెచ్ ఎం స్కూల్ పైన రెడ్డి పార్వతమ్మ పైడి రాజు ఇంటిదగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నందు దసరా దేవి శరన్నవరాత్రులు గత తొమ్మిది రోజులుగా జరిగేవి..ఈ సందర్భంగా చివరి రోజున దాతలు గుర్రం శ్రీనివాసరావు.. నాగోతి శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఆర్.. మరి కొంతమంది సహకారంతో భక్తులకి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల పనింద్ర.. రెడ్డి వరదరాజు.. రెడ్డి వెంకట్రావు.. ఈశ్వరరావు. తమ్మిన రామకృష్ణ..

## సైకిల్ యాత్ర చేస్తున్న తెలుగు తమ్ముళ్లపై. చిత్తూరు జిల్లా పుంగనూరులో వైసీపీ రౌడీ అరాచకాలును ఖండిస్తున్నా




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని కార్యాలయమైన కేశీనేని భవన్లో దళితరత్న విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ కేసు నుండి కడిగిన ముత్యంల బయట పడాలని శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీకార్యకర్తలపై చిత్తూరు జిల్లా పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి అనుచరులు సైకిల్ యాత్ర చేస్తున్న తెలుగుదేశం కార్యకర్తలను అడ్డగించి వారు వేసుకున్న ఎల్లో షర్ట్ లను , కండువాలను, బలవంతంగా తొలగించిన నందున వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, సైకిల్ యాత్ర చేస్తున్న వారికి రక్షణ కల్పించాలని రాష్ట్ర డి జి పీ నికోరుచున్నాము...తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్. దళితరత్న పరిశపోగు రాజేష్.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**గురువారం 26,అక్టోబరు 2023**

## చరిత్ర, సైన్స్‌పై కేంద్రం దాడి ఎందుకు ?

మరోవైపు చరిత్రలో తమ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న అనేక అంశాలను మార్చే ప్రయత్నం తీవ్రతరం చేసింది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొఘలుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొఘలుల కాలం నాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? చరిత్రకు సంబంధించిన కొన్ని ప్రత్యేక అంశాలను తొలగించడం రెండు రకాల పౌరులను తయారు చేస్తుంది. అదే విధంగా సమాజంలోని చీలికలకు దారి తీస్తుంది–అని మేధావులు, విద్యావేత్తలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు హెచ్చరిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఎన్.సి.ఇ.ఆర్.టి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్) పాఠ్యపుస్తకాల లోని ముఖ్యమైన చారిత్రక, సైన్స్ అంశాలను తొలగించి ముద్రించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠశాల విద్యార్థులకు సిలబస్‌ను రూపొందించి పాఠ్య పుస్తకాలను ముద్రిస్తుంది. దేశంలో 24 వేల పాఠశాలలు ఈ పాఠ్య పుస్తకాలను బోధిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థులు వీటిని చదువుతున్నారు. 14 రాష్ట్రాలలో 19 స్కూల్ బోర్డులు కూడా ఎన్.సి.ఇ.ఆర్.టి సిలబస్‌ను బోధిస్తున్నాయి. కోవిడ్ సందర్భంగా విద్యార్థులపై భారం తగ్గించాలనే నెపంతో తాత్కాలికంగా తొలగించిన కొన్ని అంశాలను సిలబస్ రేషనలైజేషన్ పేరుతో శాశ్వతంగా తొలగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కొత్త విషయాలను, వర్తమాన అంశాలను, నూతన ఆవిష్కరణలను సిలబస్‌లో చేర్చడం కోసం మార్పులు, చేర్పులు చేయడం సహజమైన విషయం. కానీ కేంద్ర ప్రభుత్వం...తమకు, తమను నడిపించే మాతృ సంస్థ భావజాలానికి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించడమే వివాదానికి కారణమైంది. సిలబస్ రేషనలైజేషన్ పేరుతో తొమ్మిదవ తరగతి, పదవ తరగతి సైన్స్ పాఠ్య పుస్తకాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, రసాయన శాస్త్రంలో అతి ముఖ్యమైన అంశంగా భావిస్తున్న పిరియాడికల్ టేబుల్ (ఆవర్తన పట్టిక) కూడా తొలగించారు. 12వ తరగతి పాఠ్య పుస్తకం నుండి ముఖ్యమైన చారిత్రక అంశాలు మొఘలుల పరిపాలన, గాంధీజీ హత్య, 2002 గుజరాత్ అల్లర్లు, 11వ తరగతిలో లైఫ్ ఆన్ ఎర్త్, 12వ తరగతి రాజనీతి శాస్త్రం లోని ప్రజా ఉద్యమాలు, థీమ్స్ ఇన్ ఇండియన్ హిస్టరీ లోని అండర్‌స్టాండింగ్ పార్టిషన్ అనే పాఠం, ది స్టోరీ ఆఫ్ ఇండియన్ డెమోక్రసీ వంటి అంశాలతో పాటు అనేక అంశాలను తొలగించారు. తొలగించిన అంశాలను పరిశీలిస్తే...శాస్త్రీయ ఆలోచనలను పెంపొందింపజేసే సైన్స్, చారిత్రక అంశాలను మార్చడం ద్వారా భావితరాల ఆలోచనా విధానాన్ని తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా ఈ సిలబస్ తొలగింపులు సాగాయనే అనుమానాలు వస్తున్నాయి. ఈ భూమి మీద జీవి పుట్టుక గురించి, మానవుని పరిణామ క్రమం గురించి శాస్త్రీయంగా వివరించే ఏకైక సిద్ధాంతం, ఈ ప్రపంచంలో అత్యధిక మంది శాస్త్రవేత్తలు ఆమోదించే సిద్ధాంతం డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం. జీవ పరిణామ సిద్ధాంతం అనేది బయాలజీలో ఒక విభాగంగానే కాకుండా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అతి ముఖ్యమైనది. విద్యార్థులు ఈ జీవ పరిణామ సిద్ధాంతం గురించి, డార్విన్ గురించి తెలుసుకోకుండా పాఠశాల విద్యను పూర్తి చేయడమంటే జీవి పుట్టుక గురించి పురాణాలు, మత గ్రంథాలలో తెలియజేసే అశాస్త్రీయ అంశాలతో వారి మెదళ్లను నింపేందుకే. ఇది భవిష్యత్తు తరాలు శాస్త్రీయ ఆలోచనల వైపు వెళ్లకుండా చేసే పెద్ద కుట్రలో భాగంగానే జరుగుతుందా? 2018లో మానవ వనరుల శాఖ మంత్రి "డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పూర్తిగా తప్పు. మనిషి భూమి మీద పుట్టినప్పటి నుండి మనిషిగానే ఉన్నాడు. కోతి నుండి మనిషిగా మారడం అనేది ఎవరూ చూడలేదు. అందువలన దీన్ని కరిక్యులం నుండి తొలగించాలి" అని పార్లమెంటు సాక్షిగా మాట్లాడారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్...ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ లోనే డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం కంటే దశావతార సిద్ధాంతం గొప్పదని మాట్లాడారు. అదేవిధంగా కోవిడ్ సమయంలో ఆవు పేడ, ఆవు మూత్రం కోవిడ్‌ని తగ్గిస్తాయని అనేక మంది బిజెపి ఎంపీలు అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేయడం చూశాం. కానీ సైన్స్ ద్వారా కనిపెట్టిన వ్యాక్సిన్ మాత్రమే మానవ సమాజాన్ని కాపాడగలిగింది. నేడు మానవుడు తన జ్ఞానంతో, శ్రమతో కనిపెట్టిన అనేక నూతన ఆవిష్కరణలను పురాణాల కాలంలో ఉన్నాయని ప్రచారం చేస్తున్న నేటి పాలకులు వాటిని చిన్నారుల మెదళ్ళలోకి ఎక్కించేందుకు అనువుగా పాఠ్యపుస్తకాల లోని శాస్త్రీయ అంశాలను కూడా తొలగించే కుట్ర చేస్తున్నది. మరోవైపు చరిత్రలో తమ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న అనేక అంశాలను మార్చే ప్రయత్నం తీవ్రతరం చేసింది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొఘలుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొఘలుల కాలం నాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? చరిత్రకు సంబంధించిన కొన్ని ప్రత్యేక అంశాలను తొలగించడం రెండు రకాల పౌరులను తయారు చేస్తుంది. అదే విధంగా సమాజంలోని చీలికలకు దారి తీస్తుంది–అని మేధావులు, విద్యావేత్తలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు హెచ్చరిస్తున్నారు. గాంధీజీ హత్యకు ప్రధాన కారణం మతోన్మాదం. హిందూ ముస్లింల ఐక్యత కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన గాంధీజీని ఆర్ఎస్ఎస్ మతోన్మాదంతో ప్రభావితమైన గాడ్సే కాల్చి చంపాడు. ప్రధాన ముద్దాయి అయిన ఆర్ఎస్ఎస్‌ని ప్రభుత్వం 1948లో నిషేధించింది. ఈ అంశాలను తొలగించడం ద్వారా...నేటి ప్రభుత్వం, దాన్ని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్...నాటి తమ విద్రోహ చరిత్రను, రక్తపు మరకలను వదిలించుకోవాలని చూస్తున్నాయి. భారతదేశ విభజన పాఠ్యాంశాన్ని తొలగించడం కూడా దీనిలో భాగంగానే చూడాలి. గోద్రా ఘటన అనంతరం నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2002 గుజరాత్ అల్లర్లలో 2000 పైగా ముస్లింలు ఊచకోతకు గురికావడం ఇంకా దేశం మరిచిపోలేదు. ఈ మధ్యకాలంలోనే బిబిసి డాక్యుమెంటరీ కూడా ప్రచురించింది. దానిని నేటి ప్రభుత్వం బ్యాన్ చేసింది. ఇప్పుడు పాఠ్య పుస్తకాల నుండి దానిని తొలగించింది. చివరికి భారతదేశ ప్రజాస్వామ్యం వంటి పదాలను కూడా తొలగించింది. రాచరికానికి చిహ్నంగా భావిస్తున్న రాజదండాన్ని ప్రజాస్వామ్యానికి ప్రతీక ఆయన పార్లమెంట్ నందు ప్రతిష్టించడం దీనికి కొనసాగింపుగానే భావించాలి. గతంతో ప్రారంభించి, వర్తమానాన్ని తయారుచేసి, భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేదే చరిత్ర. మానవుని చర్యలు, వాటి వెనకున్న ఆలోచనలను తెలుపుతుంది చరిత్ర. విద్యార్థులకు చరిత్ర గతంలో ఏం జరిగిందనే అవగాహన కల్పిస్తుంది. వారి ఆలోచనా విధానానికి, వారి సొంత భావనలకు ఒక కొత్త రూపాన్ని ఇస్తుంది. సమాజంలో అశాస్త్రీయ అంశాలను పెంపొందించడం, చరిత్ర వక్రీకరణల ద్వారా సమాజంలో విభజనను తీసుకురావడం అనేది ఆ సమాజం అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. అందువలన నేటి పాలకులు సిలబస్‌లో తీసుకు వస్తున్న మార్పులను...పౌర సమాజం, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, శాస్త్రవేత్తలు, అభ్యుదయ వాదులు వ్యతిరేకించి ...శాస్త్రీయ భావాలను, వాస్తవ చరిత్రను భావితరాలకు అందించటమే నేటి కర్తవ్యం.

## పారదర్శకత జవాబుదారీతనానికి నీరుగార్చిన కేంద్ర ప్రభుత్వం

గడార్లు గాలికి పోతుంటే ఏకులు పట్టుకొని వేలాడుతున్నట్లు ఉంది కేంద్ర ప్రభుత్వ పని విధానం. తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ పార్టీలపై ఆగమేఘాలమీద ఇడి, సీబీఐ, ఐటీ కేసులు బనాయించి లోపల పెడుతున్న ప్రభుత్వం సెప్టెంబర్ 26న సీనియర్ అధికారులకు అందిన సూచనల మేరకు, కొనసాగుతున్న అన్ని ఆడిట్‌లను నిలిపివేయాలని ఆదేశించింది. పై నుండి వచ్చిన వివరణాత్మక వివరణలను అందించకుండా, అటువంటి ఆడిట్‌లన్నింటినీ ఆపాలని సీనియర్ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్లను కోరారు. కేంద్ర ప్రభుత్వం మౌఖిక ఆదేశాల మేరకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇటీవల ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవే మరియు ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులలో అవినీతిని కాగ్ నివేదించింది. మూడు కాగ్‌లు ఈ మోసాలను బట్టబయలు చేయడంతో పాటు అధికారుల బదిలీ కూడా పెద్ద దుమారమే లేపింది. వచ్చే నెలలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మరికొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇలాంటి నివేదికలు రాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ చర్య తీసుకున్నట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. 'అన్ని ఫీల్డ్ వర్క్‌లను ఆపండి' అని మౌఖిక ఆదేశాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అందుకు అధికారులుకు వ్రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వలేదు. అక్టోబర్ మొదటి వారంలో, న్యూఢిల్లీలోని కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యాలయంలో "అన్ని ఫీల్డ్ వర్క్‌లను నిలిపివేయండి" అని "మౌఖిక ఆదేశాలు" జారీచేశారు. మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాల ఆడిటింగ్ కోసం ఈ ఫీల్డ్ వర్క్ చాలా ముఖ్యమైనది – ఇది చివరికి దేశం యొక్క అధికారిక ఆడిట్ బాడీ ద్వారా నివేదికలను అందిస్తుంది. ప్రభుత్వ ఖర్చులు, ఆర్థికాలపై జవాబుదారీతనం మరియు తనిఖీలను స్థాపించడంలో సహాయపడుతుంది. వ్రాతపూర్వక ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే ఫీల్డ్‌లోని వారికి అన్నిక్షేత్రస్థాయి పనులను ఆపమని సూచనలను పంపుతామని అధికారులు తెలిపారు. పూర్తిగా మౌఖిక ఆదేశాలను అనుసరించడం వలన వారు ఏదైనా విచారణకు లేదా చట్టపరమైన చర్యలకు గురవుతారు, ఈ విషయాన్ని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వం లేదా ప్రస్తుత ప్రభుత్వం కూడా తర్వాత తేదీలో తెరిచి నట్లయితే తీవ్ర పర్యవసానాలకు గురికావలసి వస్తుంది. గిరీష్ చంద్ర ముర్ము ఏ నివేదికపై సంతకం చేయడం లేదు అన్ని కాగ్ నివేదికలు తప్పనిసరిగా తన సంతకాన్ని కలిగి ఉండాలి, ఇన్‌చార్జ్ అధికారితో పాటు, ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారి కూడా తప్పనిసరిగా సంతకం చేయాల్సి ఉంటుంది. కాగ్ సంతకాలు లేకుండా పార్లమెంటులో నివేదికలు పెట్టలేరు. కాగ్ అనేది దేశంలోని అత్యున్నత ఆర్థిక పర్యవేక్షణ సంస్థ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలను ఆడిట్ చేయుడానికి రాజ్యాంగబద్ధంగా ఆదేశించబడింది.

మోడీ గొప్ప ఆర్భాటంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ ద్వారకా ఎక్స్ప్రెస్ వే లో అవినీతిని బహిర్గతం చేసిన ఆడిట్ రిపోర్టులకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అధికారులను బదిలీ చేశారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ వంటి ప్రతిపక్ష పార్టీలు బిజెపి ప్రభుత్వం "అవినీతి" మరియు బెదిరింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ మొదటి హయాంలో కాగ్ కార్యాలయం చాలా తక్కువ స్థాయి కార్యకలాపాలు జరిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాలకు సంబంధించిన కాగ్ నివేదికలు 2015లో 55 నుండి 2020లో కేవలం 14కి తగ్గాయని 2021లో దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తులో తేలింది. దాదాపు 75% నివేదికల్లో క్షీణత. కాగ్ నివేదికలు, ఒకప్పుడు పాలన–సంబంధిత టెడియమ్‌గా పరిగణించబడ్డాయి, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 'కాఫిన్–గేట్' మరణించిన భారతీయ సైనికులకు పేటికల కొనుగోలులో అధిక ఖర్చులు చేశారని కాగ్ నివేదిక తెలుపడంతో అప్పటి రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ రాజీనామా చేయవలసి వచ్చింది. తరువాత, వినోద్ రాయ్ కామన్వెల్త్ గేమ్స్ 2010, 2%+% స్పెక్ట్రమ్, బొగ్గు విధానాలపై ఆడిట్ నివేదికలను విడుదల చేయడంతో, యూపీఏ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గత వర్షాకాల సమావేశాల్లో 12 కాగ్ నివేదికలను సభా వేదికపై ఉంచారు, కొన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు విభాగాలను తీవ్రంగా దూషించారు. మోడీ యొక్క ప్రధాన పథకాలు, ముఖ్యంగా ఆరోగ్యం మరియు రోడ్ల నిర్మాణాలలో అక్రమాలను ఎత్తిచూపారు. భారతమాల పరియోజన ఫేజ్–1 అమలు కింద హైవే ప్రాజెక్టులపై కాగ్ నివేదిక ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్‌లో భారీ ఖర్చులను గుర్తించింది, ఎలివేటెడ్‌ను ఎంచుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన కిలోమీటరుకు రూ. 18.20 కోట్లు ఖర్చు చేయగా, హర్యానా ప్రాంతంలో క్యారేజ్‌వే కిలోమీటరుకు రూ. 250.77 కోట్లకు పెరిగింది. ఆయుష్మాన్ భారత్–ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన యొక్క పనితీరు ఆడిట్ బీమా సెటిల్‌మెంట్ క్లెయిమ్‌లలో అవినీతిని వెల్లడించింది. డేటాబేస్‌లో 'మృత్యువు'గా చూపబడిన కొందరిపై లక్షలాది క్లెయిమ్‌లు కొనసాగుతున్నాయని తెలిపింది. అక్టోబర్ 11, 13 తేదీలలో రెండు నివేదికలను ప్రచురించడానికి ముందు పత్రికా సంస్థలు తమకు పంపిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకూడదని నిర్ణయించుకున్న కాగ్, ఆ తర్వాత అక్టోబర్ 13న కొన్ని కీలక కాగ్ అధికారుల బదిలీలపై వార్తాకథనాన్ని తెలియజేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాల పనితీరులో అవకతవకలను ఎత్తిచూపుతూ 12 నివేదికల ప్రచురణ తర్వాత 'అన్ని ఫీల్డ్ వర్క్‌లను నిలిపివేయండి' అనే మౌఖిక ఆదేశాల వార్తా కథనం నిరాధారమైనదిగా కాగ్ పేర్కొంది. కాగ్ ప్రకారం, "బదిలీ మరియు పోస్టింగ్‌ల వ్యవహారాలు పరిపాలనా సౌలభ్యానికి సంబంధించినవి . ఆడిట్ నివేదికలు సుదీర్ఘకాలం పాటు విస్తృతమైన బృందంచే తయారు చేయబడతాయి, వీటిలో ఫీల్డ్ వర్క్, సెంట్రల్ ప్రాసెసింగ్ అత్యున్నత స్థాయిలో ఖరారు చేయబడిన అధికారులు ఉన్నారు. సూచించిన ఆడిట్ రిపోర్టులు కూడా ఆమోదం పొందకముందే అనేక చేతుల్లోకి వెళ్ళాయి తరువాత శాసనసభలో ప్రవేశపెట్టబడ్డాయి. ఇంకా, సూచించబడిన రెండు నివేదికలు అత్యున్నత స్థాయిలో ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతికి సమర్పించబడ్డాయి పార్లమెంటు ముందు ఉంచబడ్డాయి అలాగే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ అవసరాలతో నడిచే సాధారణ బదిలీలకు అవకతవకలను ఆపాదించడం పూర్తిగా అసంబద్ధమని కాగ్ పేర్కొంది. ఆడిట్ నివేదికల సంఖ్య ప్రజలకు తెలియజేయాలి. గత 3 సంవత్సరాలలో 173 ఆడిట్ నివేదికల యొక్క ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని సాధించడం ద్వారా మంచి పరిణామం . 2022–23 (యూనియన్ మరియు స్టేట్స్). వీటిలో, 29 యూనియన్ ఆడిట్ నివేదికలు 78 రాష్ట్ర ఆడిట్ నివేదికలు 2022–23లో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో సమర్పించబడ్డాయి. 2022–23కి ముందు ఆమోదించబడిన వాటితో సహా సమర్పించబడిన మొత్తం నివేదికల సంఖ్య 183. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 43 ఆడిట్ నివేదికలను కాగ్ ఆమోదించింది.

**డా.యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

## వెలుగులీనుతుండగా అంధయుగమెందుకు?




భారతదేశ చరిత్రలో సుమారు పన్నెండు వందల సంవత్సరాలు అంధయుగంగా చెపుతున్నారు. ఆ కాలం చరిత్ర తెలియడం లేదని భావం. కాని ప్రాచీన వ్మాయాన్ని గమనిస్తే ఇలా అంధయుగమని చెప్పవలసిన అవసరం లేదని తెలుస్తోంది. వ్యాసమహర్షి తండ్రి పరాశరుడు. ఆయన చెప్పిన విష్ణుపురాణం విషయ ప్రధానంగా ఉంటుంది. వర్ణనల వలన కలిగే విస్తరం దానిలో ఉండదు. ఇది మనకు చరిత్ర లభించే కాలానికి ముందునాటి మూడువేల సంవత్సరాలకు పైగా చరిత్రను చెబుతోంది. పురాణానికి ప్రధానంగా అయిదు లక్షణాలు ఉంటాయి. సర్గ, ప్రతిసర్గ, వంశం, మన్వంతరాలు, వంశానుచరితం. పురాణంలో విస్తృతంగా ఉండేవి దేశ పాలకుల వంశాలు, ఆ వంశాలలో బయలుదేరిన మహానుభావుల చరిత్రలు. పురాణాలను సూతులు చెప్పేవారు. వీరు రథాలు కూడా నడిపేవారు. పూర్వం పరిపాలకులకు వందులు, మాగధులు, సూతులు ఉండేవారు. వందులు ఆ పాలకుడు చేసిన ఘనకార్యాలు చెప్పేవాడు. మాగధులు అతని వంశంలోని గొప్పవారి గురించి చెప్పేవారు. సూతులు ఇతర రాజవంశాల గురించి చెప్పేవారు. విష్ణుపురాణంలో సూర్యవంశం, చంద్రవంశం, మగధవంశం మొదలయిన అనేక పాలక వంశాల గురించి ఉంది. మగధ వంశంలో జరాసంధుడు చాలా శక్తిమంతుడు, అతని తండ్రి బృహద్రథుడు. కాబట్టి ఇతని వంశం వారిని బార్హద్రథులు అంటారు. బృహద్రథునితో కలిపి ఈ వంశం వారు 23 మంది పాలించారు. జరాసంధుడు భీముని చేతిలో మరణించాడు. ఈ 23 మంది పేర్లు విష్ణుపురాణంలో ఉన్నాయి. వీరిలో చివరివాడు రిపుంజయుడు. ఇతని మంత్రి మునికుడు. అతడు రిపుంజయుని చంపి తన కొడుకు ప్రద్యోతుని సింహాసనంపై కూర్చోబెట్టాడు. ప్రద్యోత వంశం వారు అయిదుగురు. వీరి తరువాత శిశునాభ వంశం వారు పాలకులయ్యారు. వీరు పదిమంది. వీరిలో చివరివాడు మహానంది. ఈ మూడు వంశాల వారు 1050 సంవత్సరాలు పాలించారు. ఆ మహానందికి శూద్రస్త్రీ యందు జన్మించినవాడు మహాపద్మడు. ఇతనిని నందుడని కూడా అంటారు. ఇతని కుమారులు సుమాల్యుడు మొదలగువారు ఎనమండుగురు. మహాపద్మడు మొదలుకొని పరిపాలకులు శూద్రులు. మహాపద్మని, అతని సంతానాన్ని కలిపి నవనందులు అంటారు. వీరు నూటొక్క సంవత్సరాలు పరిపాలకులు. కౌటిల్యుడు ఈ వంశాన్ని సంహరింపజేసి చంద్రగుప్త మౌర్యునికి పట్టాభిషేకం చేశాడు. ఈ వంశం వారు పదిమంది. 137 సంవత్సరాలు పాలించారు. వీరిలో చివరివాడైన బృహద్రథుని అతని సేనాపతి పుష్యమిత్రుడు చంపి ప్రభువయ్యాడు. వీరిది శుంగ వంశం. ఈ వంశం వారు 110 సంవత్సరాలు పాలించారు. తరువాత కణ్వ వంశం వారు పాలకులయ్యారు. వీరు నలుగురు 45 సంవత్సరాలు పాలించారు. ఈ వంశంలో చివరివాడైన సుశర్మను అతని భృత్యుడు ఆంధ్రజాతీయుడు బలి పుచ్ఛకుడు చంపి తాను రాజయ్యాడు. బలిపుచ్ఛకుడి వంశానికి చెందిన పాతికమంది 456 సంవత్సరాలు పాలించారు. బృహద్రథుని దగ్గర నుంచి ఆంధ్రులలో చివరివాడైన సులోమాపి వరకు పాలకుల పేర్లను విష్ణుపురాణంలో పేర్కొన్నారు, వారి పాలనా కాలాన్నీ చెప్పారు. ఆంధ్రభృత్యులు, ఆభీరులు మొదలయిన వారు ఏడుగురు, గర్దభులు 10 మంది, యవనులు ఎనమండుగురు, తురుష్కులు 14 మంది, ముండులు 13 మంది, మౌనులు 11 మంది మొత్తంగా 1090 సంవత్సరాలు పాలించారు. వీరిలో మౌనులు పాలించిన కాలం 300 సంవత్సరాలు. తరువాత కైంకిలులు, యవనులు ప్రభువులయ్యారు. వీరికి పట్టాభిషేకాలు లేవు. వీరి సంతానం వింధ్యశక్తి, పురంజయుడు, రామచంద్రుడు, ధర్మవర్మ, నందనుడు, సునంది, నంది యశుడు, శుక్రుడు, ప్రవీరుడు 106 సంవత్సరాలు పాలకులు. వీరి కుమారులు 13 మంది. బాహ్లికులు ముగ్గురు, పుష్యమిత్రులు, పటుమిత్రులు, ఏకలులు ఏడుగురు, కోసల యందు ఆంధ్రులు ఏడుగురు పాలించారు. వీరే నైషధులు. విశ్వస్ఫాటికుడు అనే నాయకుడు కైవర్తులను, పటువులను, పుళిందులను, బ్రాహ్మణులను ప్రభువులుగా చేశాడు. పద్మావతీపురంలో తొమ్మిదిమంది నాగులు పరిపాలన చేశారు. గయ, గుప్తరాజ్యం, గంగాతీరం, ప్రయాగలను మాగధులు పాలించారు. కళ్లి, మహిష, మహేంద్ర, భౌమ దేశాలను గుహులు పాలించారు. నైషధ, నైమిషిక, కాలక, శక జనపదాలను మణిధాన్యక వంశం వారు, త్రైరాజ్య మూషిక జనపదాలను కనకులు, సౌరాష్ట్ర, అవంతి, శూద్ర, ఆభీర దేశాలనూ, నర్మద, మరుభూమి దేశాలనూ వ్రాత్య, ద్విజ, ఆభీర శూద్రులు పాలించారు. సినుతట, దావికోర్య, చంద్రభాగ, కాశ్మీర దేశాలను వ్రాత్య మ్లేచ్ఛ శూద్రాదులు పాలించారు. వీరంతా ఏకకాలంలో వేరు వేరు భూభాగాలను పాలించేవారు. పైన పేర్కొన్న వారిలో బృహద్రథుడు మొదలుకొని 39 మంది క్షత్రియులు పాలించారు. వారందరి పేర్ల జాబితాలున్నాయి. మహాపద్మడు మొదలుకొని 57 మంది పాలించారు. వీరందరి పేర్లూ ఉన్నాయి. వీరిలో నవనందులు, చంద్రగుప్త మౌర్యుని నుంచి బృహద్రథుని వరకు గల పదిమందీ శూద్ర ప్రభువులు. తరువాత శుంగులు పదిమంది, కాణ్వులు నలుగురు, ఆంధ్రరాజు బలి పుచ్ఛకుడు మొదలైన 25 మంది. వీరిలో చివరివాడు సులోమాపికి ముందున్నవాడు చంద్రశ్రీ. ఇతని దగ్గర చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు ఉండేవారు. ఈ చంద్రగుప్తుడు అలెగ్జాండరుతో మాట్లాడినవాడు. కానీ, భారతదేశ చరిత్రలో మౌర్యచంద్రగుప్తుడినీ, చంద్రశ్రీ దగ్గర ఉన్న చంద్రగుప్తుడినీ ఒకరిగానే లెక్కించారు. దీనివల్ల వీరిద్దరికీ నడుమ ఉన్న 48 మంది పాలనాకాలం అదృశ్యమయింది. ఈ కాలమంతా అంధయుగంలో చేరింది. బృహద్రథుని నుంచి 107 మంది పరిపాలకుల పేర్లు లభిస్తున్నాయి. వీరిలో అజాతశత్రువు, ఉదయనుడు, నవనందులు, చంద్రగుప్త మౌర్యుడు, బిందుసారుడు, అశోకవర్ధనుడు, శాతకర్ణి, పుష్యమిత్రుడు మొదలయిన వ్యక్తుల పేర్లు, కాణ్వులు, శుంగులు, ఆంధ్రభృత్యులు మొదలయిన గణనామాలు ఉన్నాయి. వ్యక్తులు కాకుండా వంశాలు, గణాల పేర్లు కూడా మనకీ గ్రంథంలో ఉన్నాయి. జరాసంధుని నుంచి ఈ పాలకుల పరిపాలనా కాలాలు, పరిపాలక వంశాల పాలనాకాలం కలిపితే సుమారు 3397 సంవత్సరాలు వస్తున్నాయి. గణాల పాలనాకాలం దీనికి అదనం. దీని తరువాత చరిత్ర మనకు లభిస్తున్నదే. ఐదువేల సంవత్సరాల కంటె ఎక్కువ కాలం నుండి లభిస్తున్న ఈ గ్రంథాన్ని ఎందరు రాశారో! కాబట్టి దీనిలో అక్షరదోషాలు, లేఖకుల భ్రమ ప్రమాదాలు లేవనలేము. అయినా వంశాలు, వంశానుచరితాలు పరంపరగా చెప్పడమే వృత్తిగా కలిగిన సూతుల నుండి లభించిన గ్రంథం కనుక లభించే మిగిలిన ప్రమాణాలతో సమన్వయించి వీటిని గ్రహించాలి. ఈ విషయంలో పరిశోధన జరిపి ఎక్కువ గ్రంథాలు ఏకీభవిస్తున్న విషయాలను గ్రహించాలి.

## ఏవండోయ్ ఇది విన్నారా... ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ రోజులు చికిత్స చేయించుకుంటే ఇన్ఫెక్షన్ సోకుదంట



మచిలీపట్నం అక్టోబర్ 25 ప్రజాపాలన :ప్రపంచంలో ఎక్కడా జరగని వింతలు మన కృష్ణాజిల్లా మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలోనే జరుగుతాయి అనుకుంటా?మంగళవారం కూడా ఒక వింత సంఘటన చోటు చేసుకుంది...మోపిదేవి మండలం కే కొత్తపాలెంఎస్టి కులానికి చెందిన బాధితులను పరామర్శించేందుకు భాజపా నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.ఆ సమయంలోఅక్కడికి చేరుకున్న డాక్టర్ ఈరోజుబాధితులని డిశ్చార్జ్ చేస్తున్నామని..వారు నడవగలుగుతున్నారు. ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉంటే ఇన్ఫెక్షన్స్ సోకుతుంది అన్నారు.ఆరోగ్యం మెరుగుపడే వరకు ఆసుపత్రిలో ఉంచాలని భాజపా నాయకులు పట్టు పట్టిన డాక్టర్వినకపోవడంతోరాజకీయ ఒత్తిళ్లతోబాధితులను బలవంతంగా బయటికి పంపిస్తున్నారు అంటూఆరోపిస్తూ సూపర్ ఇన్డెంట్ రమేష్ కుమార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.భాజపా నాయకులుగుత్తికొండ రాజబాబు బుచ్చిరాజు పంతం గజేంద్ర చలమచర్ల పద్మరాజు అరిసె శ్రీ హరిబాబుధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి శ్రీనివాసరావుపుప్పాల రాముమురళి అయోధ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో మంచి ఆరోగ్యం - మున్సిపల్ కమిషనర్



గుడివాడ : పట్టణం 1వ వార్డులోని నాగవరప్పాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గుడివాడ పట్టణ వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనుతో కలసి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అనుకున్న దానికి మించి సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రభుత్వ అంచనాలకు మించి సబ్ డివిజన్ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రేమల్లి నీలాకాంత్, వెంపటి సైమన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడైనా ముఖ్యమైన సంఘటనలు జరిగితే ఆ విషయం తక్షణమే కలెక్టరేట్ కు తెలియజేయాలి: జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



మచిలీపట్నం అక్టోబర్ 25 ప్రజాపాలన :జిల్లాలో ఎక్కడైనా ముఖ్యమైన సంఘటనలు జరిగితే ఆ విషయం తక్షణమే కలెక్టరేట్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు,క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమైన సంఘటనలు, ప్రభుత్వ భవనాల ప్రారంభం, ఓటర్ల జాబితా ,విద్య, జగనన్న ఆరోగ్య సురక్ష, ధాన్యం సేకరణ, వ్యవసాయం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలపై దాడులు, మృతులు వంటి ముఖ్యమైన సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఆ సమాచారం తక్షణమే ఆర్డీవోలకు తెలియజేయాలని, వారు అన్ని విధాల విచారించుకొని సమగ్ర సమాచారాన్ని సంయుక్త కలెక్టర్ కు గాని,లేదా జిల్లా రెవెన్యూ అధికారికి గానీ తెలియజేయాలన్నారు. జిల్లాలో ఏదేని ప్రభుత్వ శాఖ ప్రత్యేకించి ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలో ప్రజాప్రతినిధులు పాల్గొనే భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాల వివరాలను ముందుగా కలెక్టరేట్ కు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈనెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సాఫ్ట్వేర్ ప్రతి వచ్చిందని, ఏ ఈ ఆర్ ఓ లు కలెక్టరేట్కు వచ్చి వాటిని తీసుకోవాలన్నారు. వాటిని బూత్ స్థాయి అధికారులకు అప్పగించి 27వ తేదీన ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ప్రచురించే లాగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి వారి నుండి సంతకాలు తీసుకొని పంపాలన్నారు.ఓటర్ల జాబితా పై ఇచ్చిన ఫారం 6,7, 8 క్లేయిములను ఈ.ఆర్ ఓ.నెట్ వెబ్సైటు తెరుచుకున్నాక అన్నింటినీ నవంబర్ 20 వ తేదీ లోగా అప్డేట్ చేయాలని సూచించారు. జిల్లాలో నూరు శాతం జి ఈ ఆర్ సాధించుటకు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపరుచుటకు, బాలికల్లో రక్తహీనత తగ్గించుటకు తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదిక తీసుకొని రావాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో పెడన, ఉప్పలూరు మరియు నిడమానూరు రైల్వే గేట్లవద్ద ఆర్ యూ బి ల మంజూరు: ఎం పి బాలశౌరి

పెడన అక్టోబర్ 25 ప్రజాపాలన : గతంలో జూలై నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో గల 34 రైల్వే గేట్ల వద్ద ప్రయాణీకులకు ఇబ్బంది కలుగకుండా నివారించడం కోసం (రైల్వే అండర్ బ్రిడ్జి) లేదా (రైల్వే ఓవర్ బ్రిడ్జి) లు నిర్మించవలసినదిగా సంబందిత రైల్వే మంత్రి ని కోరడం, అలాగే పార్లమెంట్ లో రూల్ 377 కింద ప్రశ్నించడం జరిగిందన్న విషయం విదితమే. ఈ విషయమై స్పందించిన రైల్వే సహాయ మంత్రి రావు సాహెబ్ పాటిల్ విజయవాడ - గుడివాడ మేజర్ సెక్షన్ లోని నిడమానూరు - ఉప్పలూరు లెవల్ క్రాసింగ్ నెంబర్ 16, ఉప్పలూరు యార్డ్ లెవల్ క్రాసింగ్ నెంబర్ 20 మరియు గుడివాడ - మచిలీపట్నం మేజర్ సెక్షన్ లోని పెడన-మచిలీపట్నం లెవెల్ క్రాసింగ్ గేటు నెంబర్ 38 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి గల ప్రతిపాదనలు మంజూరు నిమిత్తం పరిశీలనలో ఉన్నట్లు తెలియచేసారు. అదేవిధంగా గుడివాడ -మచిలీపట్నం మేజర్ సెక్షన్ లోని గుడివాడ-కౌతవరం లెవెల్ క్రాసింగ్ నెంబర్ 12, మరియు విజయవాడ-గుడివాడ మేజర్ సెక్షన్ లోని నిడమానూరు యార్డ్ లెవెల్ క్రాసింగ్ నెంబర్ 14 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి ఫీజుబిలిటి స్టడీ చేయబడి, డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ దశలో ఉన్నవని తెలియపరచడం జరిగింది. అలాగే మరొక 5 గేట్ల విషయమై అనగా గుడివాడ-మచిలీపట్నం మేజర్ సెక్షన్ లోని పెడన యార్డ్ వద్ద గల లెవెల్ క్రాసింగ్ నెంబర్ 32, మచిలీపట్నం యార్డ్ వద్ద గల లెవెల్ క్రాసింగ్ నెంబర్ 44, విజయవాడ - గుడివాడ మేజర్ సెక్షన్ లోని రామవరప్పాడు యార్డ్ వద్ద గల లెవెల్ క్రాసింగ్ నెంబర్ 9, ఉప్పలూరు - ఇందుపల్లి వద్ద గల లెవెల్ క్రాసింగ్ నెంబర్ 27, ఇందుపల్లి యార్డ్ వద్ద గల లెవెల్ క్రాసింగ్ నెంబర్ 32 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి/ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల సాధ్యాసాధ్యాల అధ్యయనం జరపడానికి ఉత్తర్వులు మంజూరు చేసినట్లు కేంద్ర రైల్వే సహాయ మంత్రి తెలియపరిచారు. రైల్వే గేట్ల సమస్యలపై స్పందించి, ఇక్కడి ప్రజల ఇబ్బందులను గమనించి పార్లమెంట్ పరిధిలోని 10 రైల్వే గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు, మరియు నిర్మాణాల విషయమై పరిశీలన నిమిత్తం పనులు చేపట్టడానికి అవసరమైన పనులు మంజూరు చేసినందులకు కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖ వారికీ పార్లమెంట్ సభ్యులు కృతజ్ఞతలు వ్యక్తం చేయడం జరిగింది.

## భారత్ మాత ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు రావాలి




మచిలీపట్నం అక్టోబర్ 25 ప్రజాపాలన :చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ కాశీ పుణ్యక్షేత్రంలోని భారత్ మాతమందిరంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ భారత్ మాత మందిరానికి వచ్చే యాత్రికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, చంద్రబాబు అక్రమ అరెస్ట నుయాత్రికులకు వివరిస్తూ బుధవారం కాశీ పుణ్యక్షేత్రంలోని భారత్ మాత మందిరం వద్ద చంద్రబాబు అక్రమ అరెస్టును వివరించే కరపత్రమును చూపుతూ నిరసన తెలియజేసి, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ...వైసిపి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవినీతిమయంగా మారి అక్రమ అరెస్టులతో పాలకులు ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారని, భారత్ మాత లో భాగమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైసిపి పరిపాలనలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లవలసిన పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైసిపిపాలకులు కలుగజేస్తున్నారని కన్న తల్లి లాంటి భారత్ మాత మందిరంలో ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది అన్నారు.భారత్ మాత బిడ్డలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరల చంద్రబాబు పరిపాలన తో అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కలిగేలా చూడాలని, ప్రశ్నిస్తే అరెస్ట్ చేసే వైసిపి పాలకులకు భారత్ మాత తగిన బుద్ధి చెప్పాలని కాశి పుణ్యక్షేత్రంలోనిభారత్ మాతా మందిరంలో భారత్ మాత ఎదుట నిరసన తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు పరిపాలనతోమంచి రోజులు రావాలని భారత్ మాతానుకోరుకున్నట్లు పి. వి. ఫణి కుమార్ తెలిపారు.

## అమానుషం ముగ్గురు ఎస్టీ మహిళలపై ఓ పెత్తందారి పైశాచిక దాడి

అవనిగడ్డ అక్టోబర్ 25 ప్రజాపాలన :రెండు రోజులు బందీలుగానే ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని కాలం వెళ్లదీసిన బాధితులు. తప్పు చేయలేదని పోలీసులకు చెబుదామన్నా మోపిదేవి ఎస్ఐ తమ గోడు వినలేదని ఆవేదన, తీవ్ర గాయాలతో అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దయనీయ స్థితిలో బాధితులు,మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి రాజా బాబు అనే వ్యక్తి తమ ఇంట్లో ఫంక్షన్ ఉందంటూ కొద్ది రోజులు ఇంటి పని చేయాలంటూ అదే గ్రామానికి చెందిన దుర్గ అనే ఎస్టీ యానాది 18 ఏళ్ల యువతని పనికి పిలిచి ఇంట్లో దొంగతనం జరిగిందంటూ తప్పుడు నెపం వేస్తూ మైనర్ బాలిక పై పైశాచిక దాడి చేశాడు, ఈ ఘటనలో ఆ బాలిక తలకు రక్త గాయం ఒళ్లంతా తీవ్ర గాయాలు కావడంతో కేసు అవ్వకుండా తప్పించుకోవాలని ప్లాన్ చేసి బలవంతంగా నేరాన్ని ఒప్పించి ఆ సాక్ష్యంతో మరోమారు పోలీసులతో కొట్టించిన వైనం మోపిదేవి లో చోటుచేసుకుంది,యజమాని కొట్టిన దెబ్బలతో ఉన్నవారిని కనీసం కనికరం చూపించకుండా మరో మారు గాయపరిచిన మోపిదేవి పోలీసులు, తలకు గాయమై రక్తం కారుతున్న వైద్యం చేయించని పోలీసులు, ఆస్పత్రికి వెళితే వారి ఇల్లు తగలబెడతామంటూ మరింతగా భయపెట్టిన యజమాని మెత్తి రాజబాబు, దిక్కు తోచక గత్యంతరం లేక గాయాల నొప్పులు భరించలేక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్యం మాత్రమే చేయండి కేసు పెడితే మా దొర చంపేస్తాడు అంటూ ఆస్పత్రి బయట రోడ్డుపై పడుకోవాలని నిర్ణయించుకున్న బాధితులు, స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ బాధితులను పరామర్శించి జరిగిన అన్యాయాన్ని తెలుసుకుని వారికి ధైర్యాన్ని చెప్పి వైద్య సాయం ఇప్పించడంతోపాటు నేరం చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్సీ రిపోర్ట్ ఇప్పించడం జరిగింది.

## క్రైస్తవ సమాధుల స్థలాలను బాగుచేయండి

**వైసిపి పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు రేమల్లి**



గుడివాడ : పట్టణంలోని క్రైసవ సమాధుల స్థలాలకు వెళ్ళాంటే నరకం కనబడుతుందని వెంటనే వాటిని బాగు చేయాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణను వైసిపి ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి) కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను వైసిపి ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షా, కార్యదర్శులు రేమల్లి పసి, మమిళ్ళ ఏలిషాలు కలసి క్రైస్తవుల సమాధులకు వెళ్ళే రాహదారులను శుబ్రపర్చలనాని విన్నతి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నెలంతా సమాధులను సదర్శంచి చనిపోయిన వారి కోసం సమాధులో ప్రతేకంగా పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్దఎరికిపాడు, బేతవోలు, రైలేపేట, నాగవరపాడులలోని సమాధులను వెళ్ళే రాహదారిలో ముళ్ళ కంపలు, చెట్లు పేరిగిపోయాని వెంటనే వాటిని తొలగంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు వెంపటి సైమన్, నాయకులు చొప్పల జోషి, అసిలేటి అర్జునుడు, చింత నాని తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ యువతి తేజస్వీకి డాక్టరేట్




గుడివాడ : గుడివాడ యువతి డాక్టరేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేయడంతో డాక్టర్‌ను పొట్లూరి తేజస్వి అందుకున్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ మాజీ స్టేషన్ మాస్టర్ పొట్లూరి మోహనగాంధీ కుమార్తె తేజస్వి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో వన్ ఆటోమేటెడ్ ఆన్లైన్ ప్రాక్టరింగ్ సిస్టం ఫర్ మానిటరింగ్ అనామలెస్ స్టూడెంట్ బిహేవియర్ అంశంపై పిహెచ్‌డి పూర్తి చేయడంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకొత్సవంలో డాక్టరేట్ పట్టాను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లావు రత్తయ్య తదితర ప్రముఖులు తేజస్వికు డాక్టరెట్ పట్టాను అందజేశారు. చిన్న వయసులోనే డాక్టరేట్ సాధించిన తేజస్వినుి, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుత తన విజయానికి దిశా నిర్దేశం చేసిన గైడ్ డాక్టర్ ఫణికుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కోనెరు హంపి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.
















## నారా భువనేశ్వరమ్మ నిజం గెలవాలి బస్సు యాత్ర దిగ్విజయంకావాలి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి అనే బస్సు యాత్రకు మద్ద తుగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో పల్లగిరి కొండపై వేంచేసియున్న దుర్గా మల్లేశ్వరి దేవ స్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి నిజం తెలవాలని ప్రజల వద్దకు ప్రతి అంశం చేరాలని నారా చంద్రబాబు నాయుడు పూర్తి ఆరోగ్యంతో కడిగి న ముత్యంలా తిరిగి బయటికి రావాలని ఆమె ఆకాం క్షించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలు నాయకులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 478 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 478 రోజులుగా పేదవారికి ఆహారాన్ని అందించే గొప్ప ఉద్దే శంతో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ప్రవేశపెట్టి న అన్న క్యాంటీన్ ను కొనసాగిస్తూ వస్తున్నారు అదే క్రమంలో బుధవారం రోజు కూడా అన్న క్యాంటీన్ కొన సాగించి పలువురికి అన్నదానాన్ని గావించారు బుధ వారం రోజు హరి అభినవ్ 18 వ పుట్టినరోజు సంద ర్భంగా వారి తల్లి తండ్రి అయిన హరి వెంకటకృష్ణా రావు, స్వప్న మరియు వారి తాతయ్య, నాయనమ్మ హరి నరసింహారావు లక్ష్మీనరసింహాలవితరణతో అ న్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన అంబరీష్



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నూతన ఆర్టీవోగా ఎం. అచ్యుత్ అంబరీష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను నరసాపురం ఎమ్మార్వో ఎస్ఎం. ఫాజిల్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కనకారావు



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వైఎన్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ చింతపల్లి కనకారావును నియమిస్తూ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు ఉత్తర్వులు జారీచేయగా బుధవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ కనకారావు గతంలో వై.ఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, స్టూడెంట్ కో ఆర్డినేటరుగా, స్టూడెంట్ మేనేజర్ హాస్టల్ వార్డెనుగా పదవులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కనకరావు మాట్లాడుతూ కళాశాలలో అందరూ సహకారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులను క్రమశిక్షణలో నిలిపి, చదువులలో ముందుండేలా చదువు పూర్తయిన తరువాత వారికి హెచ్ఆర్డీ సెంటరు ద్వారా ఉద్యోగ అవకాశాలు కలిగేలా చర్యలు చేపడతానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు, వైఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కాలేజి సెక్రెటరీ డాక్టర్ అందే రామసతీష్, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణ మూర్తి, పి.జి డైరెక్టర్ డాక్టర్ నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామ కృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రావి అర్ధిక సహాయం



గుడివాడ : గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో ఇటీవల మరణించిన చేబ్రోలు నాగేశ్వరమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శించి బుధవారం రూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొర్రా దనకోటి, పెద్దిబోయిన నరసింహరాజు, నందమూరి రాజశేఖర్, మేకా అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి గ్రామంలో ప్రాధాన్యత భవనాలను ప్రారంభించిన మంత్రులు అంబటి రాంబాబు, తానేటి వనిత






ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన సందర్భంలో ఏ రాష్ట్రంలో జరగనటువంటి అభివృద్ధికి గత నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబాటి రాంబాబు, హెూం మంత్రి డా తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్ వాడి సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తో కలిసి హెూం మంత్రి ప్రారంభించారు . ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ , ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నాడు నేడు కింద పేద కుటుంబం కు చెందిన పిల్లలు చదువుకునే స్కూల్స్ ను అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదా ? ప్రజల ఆరోగ్యం కోసం వెల్ నెస్ సెంటర్స్ నిర్మించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం అభివృద్ధి కాదా అని విమర్శించే వాళ్ళను ప్రశ్నిస్తున్నా అని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్ష తో, తమ పిల్లలను కూలి పనులకు కాకుండా స్కూల్ కి పంపించాలని తలచి, తల్లుల ఖాతాకు రూ.15 వేలు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత నివ్వడం జరిగిందన్నారు. తద్వారా పరోక్షంగా వారికి చేదోడుగా నిలిచి ప్రతి తల్లి తండ్రులు వాళ్ళ పిల్లల్ని స్కూల్ కి వంపేలా ప్రేరణ కలిగించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆరోగ్య సర్వే నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలను అందించిన ఘనత మన ప్రభుత్వం అని నిస్సందేహంగా చెప్పవచ్చు ఎందుకంటే ఆనాడు వైయస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టి గుండె ఆపరేషన్స్ చేయించడం ద్వారా హార్ట్ ఎటాక్ నుంచి జీవితానికి భరోసా కల్పించారు. నేడు వైయస్ తనయుడిగా జగన్ మోహన్ రెడ్డి ప్రపంచం లో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద రాష్ట్రంలో ఉన్న అందరి ప్రజల ఆరోగ్యం పరిరక్షణ చేసే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు సి ఎస్ ఆర్ కింద చేసే విధానం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. పిల్లల విద్య , ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ముఖ్యమంత్రిగా తీసుకుంటున్న చర్యలు అభివృద్ధికి నిజమైన నిదర్శనం గా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. నేడు తాళ్లపూడి మండలంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం మరుపురాని ఘట్టం గా అభివర్ణించారు. గతంలో ఇదే ప్రాంతంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఆవిష్కరణ కోసం తనను, కొండా సురేఖ ను ఇక్కడి పిలిచి మా చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేసిన ఘటనను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్కూల్స్ అభివృద్ధి చేశాం, వెల్ నెస్ సెంటర్లు నిర్మించాం అని చరిత్రలో నిలిచిపోయే ఏన్నో పనులను కేవలం ఈ నాలుగున్నర ఏళ్లలో సాధ్యం చేసి చెప్పుకునేలా చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కానీ విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చెయ్యడం కేవలం జగనన్న ముఖ్యమంత్రి గా మాత్రమే సాధ్యం అవుతోందని అన్నారు. కొవ్వూరు నియోజక వర్గంలో ఎన్నో జలవనరుల ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పైడిపట్ల ఎత్తిపోతల పథకం కింద గూటాల పంపింగ్ స్కీం కింద వచ్చే ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఇక్కడి రైతాంగం కోరికను నెరవేర్చలని పేర్కొన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేర్చడం తో పాటు ప్రాధాన్యత భవనాలు నిర్మించి ప్రజల కు పరిపాలనను మరింత చేరువ చేశారని పేర్కొన్నారు. ప్రజలకు ఇంత మంచి చేసిన జగనన్న పక్షాన నిలబడి రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పేదల పక్షాన నిలబడే జగనన్న కు ఎప్పుడు ప్రజలు తమ మద్దతు ఇస్తారని తానేటి వనిత పేర్కొన్నారు. పి. డి. ఐ. సి. డి. ఎస్, కె. విజయ కుమారి, సి. డి పి. ఓ, డి.మమ్మి, వ్యవసాయ శాఖ, జె. డి., మాధవరావు, కొవ్వూరు ఆర్. డి. ఓ, ఎస్. మల్లిబాబు, గ్రామ సర్పంచ్ నామ గోపాలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జెడ్పి వైస్, చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఏ.ఎం.సి వల్లభసెట్టి శ్రీను, తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కుంటముక్కల కేశవ్, ఎం.దొర బాబు, పోసిన శ్రీ కృష్ణ దేవ రాయలు, మండిగ గిరి, మండల వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేస్వర రావు, ఎస్సి సెల్ అధ్యక్షులు సిర్ర గంగరావు, ఆతకురి దొరయ్య, చౌటుపల్లి వీరన్న, గన్నోతు సురేంద్ర గిద్దా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


## మా పూర్వీకుల ఆస్తిని ఆక్రమించుకున్నారు: బోమ్మిన కిల్లా కుటుంబ సభ్యులు





కారంపూడి..అక్టోబర్25...ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో బొమ్మిన మరియు కిల్లా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వి.ఆర్.ఓ పదవిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేసింది ఎవరో కారంపూడి మండల వాసులందరికి తెలుసని మాజీ వి.ఆర్.ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు పై కారంపూడి వైసీపీ నేత బొమ్మిన. అల్లయ్య మండివడ్డారు. మంగళవారం బొమ్మిన. అల్లయ్య మీడియాతో మాట్లాడుతూ పలిశెట్టి. కోటేశ్వరరావు కొనుగోలు చేసినట్లు చెప్పుకుంటున్న పొలం మా పూర్వికులదని అది కిల్లా, బొమ్మిన కుటుంబాలకు చెందినదాని ఈ రెండు కుటుంబాల సమాధులు ఏర్పాటు చేసుకోవడానికి గతంలో పెద్దలు ఆ స్థలాన్ని కేటాయించారాని బొమ్మిన. అల్లయ్య అన్నారు. రిటైర్డ్ విఆర్ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు చరిత్ర అక్రమాల పుట్ట అని తమ పూర్వికుల స్థలాన్ని ఆక్రమించుకోవడానికి పథకం పన్ని తన పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అయన అన్నారు. ఇటీవల వాలంటీర్ గా పనిచేస్తున్న తమ బంధువు కిల్లా. వెంకటేష్ చనిపోతే ఆ స్థలంలో శవాన్ని పూడ్చిపెట్టటానికి వెళ్తే మునుసుబు కోటేశ్వరరావు అడ్డుకున్నారని అయినప్పటికి అక్కడే శవాన్ని పూడ్చిపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. స్థలాలను ఆక్రమించడం విఆర్ఓ పదవిని అడ్డుపెట్టుకొని రికార్డులలో పూర్వికుల ఆస్తి అని నమోదు చేసుకోవడం వారికీ అలవాటుగా మారిందని. నిజంగా పూర్వికుల స్థలం అయితే కోటేశ్వరరావు తండ్రి కోటేశ్వరరావుకు 35 సెంట్లే పొలం ఇచ్చారని ఇప్పుడు 70 ఎకరాల పొలం ఉందని అంతేకాకుండా గ్రామంలో ఇరవై చోట్ల స్థలాలు ఉన్నాయని ఇవన్నీ అక్రమ సంపాదన కదా అని అయన ప్రశ్నించారు. మా చిన్నప్పుడు బస్ స్టాండ్ సెంటర్ లో పోలేరమ్మ గుడి ఎదురుగా పెద్దచెట్టు పెద్దఅరుగు ఉండేదని మాజీ విఆర్ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు ఆ స్థలాన్ని ఆక్రమించి పెద్ద బిల్డింగ్ నిర్మించారాని అయన అన్నారు. పలిశెట్టి. కోటేశ్వరరావు కుమారుడు పలిశెట్టి. వెంకటేశ్వర్లు (కొండా ) ప్రస్తుతం పేటసన్నేగండ్ల విఆర్ఓ గా పనిచేస్తూ ఒకొక్కరి దెగ్గర పది వేల రూపాయలు తీసుకొని వంద పాస్ బుక్కులు ఇచ్చారని తమ దెగ్గర సాక్షదారాలు ఉన్నాయని బొమ్మిన. అల్లయ్య అన్నారు. మునుసుబు అల్లుడు చింతల. శ్రీనివాసరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని ఇక్కడ అయన కూతురిని చేసుకొని ఈ ప్రాంతంలో స్థలాలు ఆక్రమించి పూర్వికులది అని చెప్పుకుంటున్నారని అయన అన్నారు. తన పూర్వికుల స్థలం కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ సర్వేయర్ తో సర్వే చేపించడం జరిగిందని అయన అన్నారు. కొంతమంది తాగుబోతులను తీసుకొనివచ్చి వారికీ మందు పోసి తన మీద లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని అయన అన్నారు. అనంతరం బొమ్మిన. అల్లయ్య మేనమామ రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కిల్లా. చెన్నయ్య మాట్లాడుతూ తమ పూర్వికుల స్మశానం స్థలం తమకు కేటాయించేలా అధికారులు చొరవచూపాలని అధికారులు సర్వే నిర్వహిస్తే నిజనిజాలు వెలుగులోకి వస్తాయని అయన అన్నారు. ఈ సమావేశంలో కిల్లా. చేన్నయ్య, బొమ్మిన. హనుమయ్య, కిల్లా. పేరయ్య, కిల్లా. కాశీ, కిల్లా. మార్కండేయులు, బొమ్మిన. వెంకటేశ్వర్లు, బొమ్మిన. శ్రీను, కిల్లా. బ్రహ్మనాయుడు, కిల్లా. సీతరామయ్య, కిల్లా. మణికంఠ, కిల్లా. వెంకటేశ్వర్లు, కిల్లా. పేదకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బాధితుడికి నివాస గృహం అందించిన కొవ్వలి



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :అగ్నిప్రమాదంలో ఇల్లును కోల్పోయి రోడ్డునపడ్డ నిరుపేద కుటుంబానికి తానున్నానంటూ అండగా నిలిచి నూతన గృహాన్ని నిర్మించి ఇచ్చి వారి పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు. నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం లక్కువారితోటకు చెందిన లక్కు వీరన్న ఇల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. దీనిపై స్పందించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 రోజుల్లో నూతన గృహాన్ని నిర్మించి బుధవారం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ పొత్తూరి రామరాజు, కొవ్వలి ఫౌండేషన్ వైస్ చైర్మన్ నిమ్మకాయల నీలిమల చేతుల మీదుగా రామ్మోహన్ నాయుడు ప్రారంభించి వీరన్న కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ మానవ సేవే పరమావధిగా భావించి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆదర్శనీయుడని అన్నారు. భవిష్యత్తులో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పేదలను, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే లక్ష్యంతో కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఇప్పటి వరకు విద్యా, వైద్య, ఉద్యోగ, ఆధ్యాత్మిక రంగాలలో తమ శక్తికి మించి సేవలు అందించామని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉంటూ మరికొంత మందికి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నిమ్మకాయల నీలిమ, తెదేపా మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మాజీ ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, ఆకన కోటి, బొక్కా సత్యనారాయణ, లక్కు శ్రీను, లక్కు పాండు రంగారావు, లక్కు శేషు, ఆకన సుబ్రహ్మణ్యం, కొల్లాటి బాలకృష్ణ, పాలా రాంబాబు, పులపర్తి త్రిమూర్తులు, చాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బయలు భూమికి వెళ్ళే ప్రాంతంలో సీసీ కెమెరాలు పెట్టీ వీడియోలు చిత్రిస్తున్న నేరగాళ్లు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 25: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో కొత్త రకం నాగరికత నీ అలవర్చు కుంటున్నారు మహిళను టార్గెట్ చేసి ప్రభుత్వ భూమికి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సీసీ కెమెరాలు పెట్టి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే కొండపైన ఉండే ప్రభుత్వ స్థలంలో కెమెరాలు పెట్టి నిత్యం పర్యవేక్షిస్తూ మహిళలను టార్గెట్ చేసి కాలకృత్యాలు తీసుకుని మహిళల వెళ్లే దారిలో కెమెరాల అమిర్చి మహిళలను టార్గెట్ చేస్తున్నారని స్థానిక మహిళలు వాపోతున్నారు అసలు సంబంధం లేని వ్యక్తులు సీసీ కెమెరాలు పెట్టి ఎక్కడినుంచో ఆపరేట్ చేస్తున్న వీరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవచ్చని మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

## నూతన జనసేన ప్రచార ప్రధానికి పూజలు నిర్వహించిన బొర్రా



సత్తెనపల్లి ప్రజాపాలన :నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో మహంకాళ్ళి అమ్మవారు, అలాగే సత్తెనపల్లి మండలం గుజ్జర్లపూడి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రచార రధానికి పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టీ సాంబశివరావు, మండల అధ్యక్షులు సత్తెనపల్లి నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం తోట నరసయ్య, ముప్పాళ్ళ సిరిగిరి పవన్ కుమర్, నకరికల్లు తాడువాయి లక్ష్మి, రంగిసెట్టీ సుమన్ కుమార్, కేశవ, షేక్ రఫీ, చిలకా పూర్ణ, తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి.గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామంలోఅమ్మవారి దేవీ నవరాత్రులు ప్రశాంతంగా ఘనంగా ముగిసాయి.దేవీ నవరాత్రులలో భాగంగా అమ్మవారికు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను పంచిపెట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.తొమ్మిది రోజుల నవరాత్రులలో భాగంగా అమ్మవారు భక్తుల దర్శనార్థం వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. వివిధ రూపాలలో దర్శనమిచ్చిన అమ్మవారి దర్శనం కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేవారు.దేవీ నవరాత్రులలో భాగంగా దుర్గ మాత కమిటీ తొమ్మిదో రోజు.దేవీ నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి సాయంకాలం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమంలో భాగంగా భక్తుల దర్శనార్థం అమ్మవారి ప్రతిమను కమిటీ నిర్వాహకులు గ్రామంలో ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మహిళలు,యువతులు కలశాలతో గ్రామంలో పర్యటించారు.నిమజ్జన వేడుకలో భాగంగా గ్రామంలోని యువకులు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా ముగించారు.

## నారా భువనేశ్వరి నిజం గెలవాలని చేపట్టిన బస్ యాత్రకు సంఘీభావ ర్యాలీ




చందర్లపాడు అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరి చేప ట్టిన నిజం గెలవాలి అనే బస్సు యాత్రకు సంఘీభావ ర్యాలీగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నా యకులు కోట వీరబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని ర్వహించారు ఈ ర్యాలీలో తెలుగుదేశం తో పాటు జ నసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పోల్ కో ఆర్డినేటర్ కోట వీరబాబు మాట్లాడుతూ తన తండ్రి ,భర్త ముఖ్య మంత్రులుగా పనిచేసిన కాలంలో ఏ రోజు బయటకు రాని భువనే శ్వరి ఈ రోజు ప్రజల మధ్యకు ఎందుకు వస్తున్నారో ప్ర జలు ఆలోచించాలని ,47 రోజులుగా చేయని నేరాని కి చంద్రబాబు జైలులో వుంటే ఆ బాధనుఅనుభవి స్తూ బాబు అరెస్ట్ ను చూసి తట్టుకోలేకచనిపోయిన వారి కుటుంబాలకు ఆత్మ స్థైర్యం కల్పించడానికి భువ నేశ్వరి చేపట్టిన బస్ యాత్రవిజయ వంతం కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మేకల సుధా కర్ ,జనసేన నా యకులు సుధాకర్, తెలుగుదేశం సీనియర్ నాయకు లు కే వి సాంబశివరావు, వాసిరెడ్డి ప్రసాద్, గుత్తి కొండ రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు అరిగెల పూర్ణచం ద్రరావు, కస్తాల మోహనరావు తదితరులు పాల్గొన్నా రు.

## వివాహ కుటుంబానికి భోజనలు అందజేసిన రాజన్న ఉచిత క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధిరాజ న్న ఉచిత భోజన కార్యక్రమంలో భాగంగా నిరుపేదల వివాహనికి కూడా భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను చేపట్టారు పట్ట ణంలోని విలియంపేటకు చెందిన దారెల్లి రమేష్ కు మార్తె వివాహం సంద్భంగా రాజన్న క్యాంటీనులో దా దాపు 100 మందికి భోజనాలను వండించి వారికి అందజేశారు

# జగన్ ను సైకో అంటే తాట తీస్తాం..

**పెళ్లిళ్ల సైకో పవన్... పార్టీలు మార్చే సైకో కన్నా.**

**పదవుల కోసం కండువాలు మార్చను.**

**వైఎస్సార్ సిపి కోసం ఎంత దూరమైనా వెళ్తా**

**నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే వై ఏపి నీడ్స్ కార్యక్రమం.**

**వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో మంత్రి అంబటి.**



సత్తెనపల్లి , రాజుపాలెం: ప్రజాపాలన:పెళ్లిళ్ల సైకో పవన్ కళ్యాణ్ అని ,పదవుల కోసం పార్టీలు మార్చే సైకో కన్నా లక్ష్మీనారాయణని , బాబుతో కలిసి ఈ సైకోబ్యాచ్ ఎంతమంది వచ్చినా రానున్న ఎన్నికల్లో మట్టి కనిపిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం నవసంబర్ 1 నుండి ప్రారంభం కానున్న " వై ఎపి నీడ్స్ జగన్ " కార్యక్రమ సన్నాహక సమావేశం సత్తెనపల్లి వైయస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలోనూ, అనంతరం రాజుపాలెం మండలం కేంద్రంలో జరిగింది. వేరువేరు సమయాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయా కార్యక్రమాలకు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాజుపాలెం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వేపురి శ్రీనివాస్ రావులు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో చిత్తశుద్ధితో విజయవంతం అయ్యేలా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈనెల 26వ తేదీన ప్రారంభం కానున్న సామాజిక న్యాయ బస్సు యాత్ర, నవంబర్ ఒకటో తేదీ నుంచి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే "వై ఏ పీ నీడ్స్ జగన్" కార్యక్రమాల నిర్వహణపై ఆయన విధి విధానాలను వివరించారు. నిర్ణయించిన తేదీల ప్రకారం సచివాలయాల వారిగా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, అనంతరం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో సమావేశాలు, మరుసటి రోజు ఉదయం సచివాలయ పరిధిలో పార్టీ జెండా ఆవిష్కరణ , ఇంటింటికి సంక్షేమ చైతన్య ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయి నుండి నియోజవర్గ స్థాయి నాయకుల వరకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబులు తదితరులు గత నాలుగేళ్లుగా ఈ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని గురించి వివరించారు. జగన్ ముఖ్యమంత్రి కాకపోతే ఈ సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయని, మనమందరం చిత్తశుద్ధి పనిచేసే తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, రాష్ట్రానికి జగన్ అవసర ఉందని వారు వివరించారు.

ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, బాసు లింగారెడ్డి ,మర్రి సుబ్బారెడ్డి, జెసిఎస్ మండల ఇన్చార్జి లు బొంతు వెంకటరెడ్డి, పులిబండ్ల అశోక్ ,మక్కెన అచ్చయ్య, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి సంకటి శ్యాంసన్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, షేక్ ఈసా, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్,వేల్పుల వెంకటేశ్వర్లు, ముప్పాళ్ల జెసిఎస్ ఇన్చార్జి రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, ఎం జె ఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, సచివాలయ కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మా పూర్వీకుల ఆస్తిని ఆక్రమించుకున్నారు: బోమ్మిన కిల్లా కుటుంబ సభ్యులు



కారంపూడి..అక్టోబర్24...ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో బొమ్మిన మరియు కిల్లా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వి.ఆర్.ఓ పదవిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేసింది ఎవరో కారంపూడి మండల వాసులందరికి తెలుసని మాజీ వి.ఆర్.ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు పై కారంపూడి వైసీపీ నేత బొమ్మిన. అల్లయ్య మండిపడ్డారు. మంగళవారం బొమ్మిన. అల్లయ్య మీడియాతో మాట్లాడుతూ పలిశెట్టి. కోటేశ్వరరావు కొనుగోలు చేసినట్లు చెప్పుకుంటున్న పొలం మా పూర్వీకులదని అది కిల్లా, బొమ్మిన కుటుంబాలకు చెందినదాని ఈ రెండు కుటుంబాల సమాధులు ఏర్పాటు చేసుకోవడానికి గతంలో పెద్దలు ఆ స్థలాన్ని కేటాయించారాని బొమ్మిన. అల్లయ్య అన్నారు. రిటైర్డ్ విఆర్ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు చరిత్ర అక్రమాల పుట్ట అని తమ పూర్వీకుల స్థలాన్ని ఆక్రమించుకోవడానికి పథకం పన్ని తన పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అయన అన్నారు. ఇటీవల వాలంటీర్ గా పనిచేస్తున్న తమ బంధువు కిల్లా. వెంకటేష్ చనిపోతే ఆ స్థలంలో శవాన్ని పూడ్చిపెట్టటానికి వెళ్తే మునుసుబు కోటేశ్వరరావు అడ్డుకున్నారని అయినప్పటికి అక్కడే శవాన్ని పూడ్చిపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. స్థలాలను ఆక్రమించడం విఆర్ఓ పదవిని అడ్డుపెట్టుకొని రికార్డులలో పూర్వికుల ఆస్తి అని నమోదు చేసుకోవడం వారికీ అలవాటుగా మారిందని. నిజంగా పూర్వికుల స్థలం అయితే కోటేశ్వరరావు తండ్రి కోటేశ్వరరావుకు 35 సెంట్లే పొలం ఇచ్చారని ఇప్పుడు 70 ఎకరాల పొలం ఉందని అంతేకాకుండా గ్రామంలో ఇరవై చోట్ల స్థలాలు ఉన్నాయని ఇవన్నీ అక్రమ సంపాదన కదా అని అయన ప్రశ్నించారు. మా చిన్నప్పుడు బస్ స్టాండ్ సెంటర్ లో పోలేరమ్మ గుడి ఎదురుగా పెద్దచెట్టు పెద్దఅరుగు ఉండేదని మాజీ విఆర్ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు ఆ స్థలాన్ని ఆక్రమించి పెద్ద బిల్డింగ్ నిర్మించారాని అయన అన్నారు. పలిశెట్టి. కోటేశ్వరరావు కుమారుడు పలిశెట్టి. వెంకటేశ్వర్లు (కొండా ) ప్రస్తుతం పేటసన్నేగండ్ల విఆర్ఓ గా పనిచేస్తూ ఒకొక్కరి దెగ్గర పది వేల రూపాయలు తీసుకొని వంద పాస్ బుక్కులు ఇచ్చారని తమ దెగ్గర సాక్షదారాలు ఉన్నాయని బొమ్మిన. అల్లయ్య అన్నారు. మునుసుబు అల్లుడు చింతల. శ్రీనివాసరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని ఇక్కడ అయన కూతురిని చేసుకొని ఈ ప్రాంతంలో స్థలాలు ఆక్రమించి పూర్వికులది అని చెప్పుకుంటున్నారని అయన అన్నారు. తన పూర్వికుల స్థలం కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ సర్వేయర్ తో సర్వే చేపించడం జరిగిందని అయన అన్నారు. కొంతమంది తాగుబోతులను తీసుకొనివచ్చి వారికీ మందు పోసి తన మీద లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని అయన అన్నారు. అనంతరం బొమ్మిన. అల్లయ్య మేనమామ రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కిల్లా. చెన్నయ్య మాట్లాడుతూ తమ పూర్వికుల స్మశానం స్థలం తమకు కేటాయించేలా అధికారులు చొరవచూపాలని అధికారులు సర్వే నిర్వహిస్తే నిజనిజాలు వెలుగులోకి వస్తాయని అయన అన్నారు. ఈ సమావేశంలో కిల్లా. చేన్నయ్య, బొమ్మిన. హనుమయ్య, కిల్లా. పేరయ్య, కిల్లా. కాశీ, కిల్లా. మార్కండేయులు, బొమ్మిన. వెంకటేశ్వర్లు, బొమ్మిన. శ్రీను, కిల్లా. బ్రహ్మనాయుడు, కిల్లా. సీతరామయ్య, కిల్లా. మణికంఠ, కిల్లా. వెంకటేశ్వర్లు, కిల్లా. పేదకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తారీఖున జరిగే నూర్ భాషా దూదేకుల సింహ గర్జనను జయప్రదం చేయండి



కారంపూడి...అక్టోబర్25...ప్రజాపాలన... ప్రతినిధి: మండలంలోని వేపకం పల్లి గ్రామంలో ఈనెల 29వ తారీఖున గుంటూరు ముస్లిం కళాశాల నందు నూర్ భాషా సంఘం రాష్ట్ర పిలుపుమేరకు నూర్ భాషా గర్జన జరుగు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం గురించి షేక్ సైదా మాట్లాడుతూ మన సంఘం పిలుపుమేరకు ఈనెల 29న మన కారంపూడి మండలం లో ఉన్నటువంటి అన్ని గ్రామాల నూర్ భాషా సోదరులు మరియు సోదరీమణులు అందరూ కూడా 29న జరిగే నూర్ భాషా గర్జన మహాసభకు హాజరై ఈ మహా గర్జనను జయప్రదం చేయవలసిందిగా కోరారు. రాష్ట్రంలో మన నూర్ భాషా సోదరులకు దామాషా ప్రకారం రాజకీయాల్లో గాని విద్యలో గాని ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వటం లేదు అలాగే మన నూర్ భాషా సోదరులను చిన్నచూపు చూస్తున్నారు కాబట్టి మన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తారీఖున జరిగే నూర్ భాషా గర్జన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బ్రహ్మయ్య సైదా సైజ్ జాను పేర్స కాశం పేరా సాహితి హుస్సేన్ ఖాజావలి చాంద్ బాషా సైదులు షేక్ వలి షేక్ వలి సాహెబ్ మౌలాలి మొదలగువారు పాల్గొన్నారు.

## త్రిశక్తి మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ శివారు పల్లగిరి కొండపై వేంచేసి ఉన్న త్రిశక్తి మాత ఆ లయంలో శ్రీ కనకదుర్గమ్మ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవా ర్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహ న్ రావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యేని ఆలయ కమి టీ సభ్యులు శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్ర జాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## ఆనంద్ కుటుంబానికి ఎన్నారైలు 50వేల ఆర్థిక సహాయం



కారంపూడి... అక్టోబర్25...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ కాలనీకి చెందిన బత్తిన ఆనంద్ ఇటీవల మరణించడం జరిగింది ఈ మరణ వార్త తెలుసుకున్న జూలకంటి బ్రహ్మారెడ్డి ఎన్నారై అభిమానులు ఆనంద్ మృతి వార్త తెలుసుకొని సంతాపం తెలియజేశారు వారి కుటుంబానికి మేము కూడా అండగా ఉంటామని 50,000 ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణ పరిధిలో మిట్టగూడెం దగ్గర దేవి నవరాత్రి ఉత్సవా లలో భాగంగా కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని నిర్వా హకులు ఏర్పాటు చేసి గతతొమ్మిది రోజులుగా ప్ర త్యే క పూజలు చేయించారు అనంతరం బుధవారం రోజు నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొ ని అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు అనంతరం టెంకాయ కొట్టి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించా రు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు వైసీపీ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు



## రవితేజ - గోపీచంద్ మలినేని మూవీలో కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్





మాస్ మహారాజా రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తాజాగా ఒక మూవీ రూపొందనున్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనున్న ఈ మూవీకి థమన్ సంగీతం అందించనున్నారు. ఇక నేడు ఈమూవీ నుండి వరుసగా అప్ డేట్స్ రానుండగా ప్రముఖ కోలీవుడ్ వెర్సటైల్ సెల్వరాఘవన్ ని ఇందులో ఒక ముఖ్య పాత్రకి ఎంపిక చేసినట్లు మేకర్స్ కొద్దిసేపటి క్రితం అఫీషియల్ గా అనౌన్స్ చేసారు. పలు కోలీవుడ్ సినిమాల్లో తన అద్భుత నటనతో ఆకట్టుకున్న సెల్వరాఘవన్ ఈ మూవీలో చేయనున్న పాత్ర చాలా కాలం పాటు గుర్తుండిపోతుందని అంటోంది యూనిట్. ఇంకా ఈ మూవీలో నటించనున్న ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ అనౌన్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో రవితేజ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో వచ్చిన డాన్ శ్రీను, బలుపు, క్రాక్ సినిమాలు మూడు కూడా మంచి సక్సెస్ అందుకోవడంతో నాలుగవ సారి వీరు కలిసి చేస్తున్న ఈ క్రేజీ కాంబో మూవీ పై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. కాగా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ మూవీ తెరకెక్కందట,

## కొత్త ప్రయాణం మొదలైంది : రాధిక



1978 లో భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన సినిమా తో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన రాధిక దాదాపుగా అయిదు దశాబ్దాల సినీ కెరీర్ లో వెనక్కి తిరిగి చూసుకోకుండా కంటిన్యూగా సినిమాలు చేస్తూనే వస్తున్నారు. హీరోయిన్ గా సినిమాలు చేసిన సమయంలో ఆమె కు ఆ భాష, ఈ భాష అనే బేధం లేకుండా వరుసగా అన్ని భాషల నుంచి సినిమా ఆఫర్లు వచ్చేవి. హీరోయిన్ గా కెరీర్ ముగిసిన వెంటనే తన ఇమేజ్ కు తగ్గట్లుగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా పాత్రలు ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకు వెళ్లింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్ లో రాధిక పోషించిన పాత్రలు, ఆమె చేసిన సినిమాలు ఈతరం ప్రేక్షకులకు కూడా ఆమెను చేరువ చేశాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు రాధిక కెరీర్ లో కొత్త జర్నీ మొదలైంది. తన కొత్త ప్రయాణం గురించి సోషల్ మీడియా ద్వారా ఆనందంగా చెబుతూ అందుకు సహకరించిన తన భర్తకు కృతజ్ఞతలు తెలియజేసింది. మొదటి సారి విదేశీ భాష సినిమాలో నటిస్తున్నట్లుగా రాధిక స్వయంగా సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఫ్రెంచ్ సినిమా షూటింగ్ లో పాల్గొన్న ఫోటోలను కూడా ఆమె షేర్ చేసి తన సంతోషాన్ని పంచుకుంది. సోషల్ మీడియాలో రాధిక స్పందిస్తూ... నా సినీ జీవితంలో కొత్త ప్రయాణం మొదలైంది. ఫ్రెంచ్ సినిమాలో ఇప్పుడు నేను నటిస్తున్నాను. తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నాను. ఈ అనుభూతి చాలా కొత్తగా ఉంది. తన జర్నీ ఇక్కడి వరకు రావడం లో సహకరించిన నా భర్త శరత్ కుమార్ కి కృతజ్ఞతలు. ఆయన ప్రోత్సాహంతోనే ఇక్కడి వరకు వచ్చానంటూ రాధిక పేర్కొంది.

## నరకాసుర ట్రైలర్.. దేవుళ్లు రాక్షసులుగా మారితే..




''నువ్వు నిర్మించకున్న ఈ ప్రపంచంలో అంతా నీవాళ్లే. బయట ప్రపంచానికి మాత్రం నువ్వు అనాధవే. కొన్నిసార్లు దేవుళ్ళు కూడా రాక్షసులుగా మారాల్సి వస్తుంది'' అనే డైలాగ్స్‌తో తాజాగా 'నరకాసుర' అనే పవర్ ఫుల్ ట్రైలర్ రిలీజైంది. మీ ఆలోచనలే మీ శత్రువులు ట్యాగ్ లైన్. లండన్ బాబు, పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా అపర్ణ జనార్థన్, సంకీర్తన విపిన్ హీరోయిన్స్‌గా నటించిన ఈ సినిమా నవంబర్ 3న తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ప్రధానమైన పాత్రలను కవర్ చేస్తూ కట్ చేసిన ఈ ప్రచార చిత్రం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. ఓ అడవికి సమీపంలో ఉండే గ్రామం నేపథ్యంలో ఈ చిత్ర కథ నడుస్తున్నట్లు చూపించారు. ప్రచార చిత్రంలో రక్షిత్ అట్లూరి ఓ వైపు లారీ డ్రైవర్‌గా మరోవైపు శత్రువులను చీల్చి చెండాడే వ్యక్తిగా డబుల్ షేడ్స్‌లో కనిపించారు. యాక్షన్ పరంగా తన నటనతో అదరగొట్టేశారు. ఓ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు అనుకోని ఆపద రాగా... దాంతో పోరాడాల్సి వస్తుంది. మరి ఇంతకీ ఆ సమస్య ఏంటీ ఎందుకు ఆ గ్రామస్తులపై దాడి జరుగుతుందనేదే తెలియాలంటే తెరపై చూడాల్సిందే. ప్రచార చిత్రంలో ఎమోషన్, లవ్, యాక్షన్ అంశాలను బాగా చూపించారు. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో పాటు యాక్షన్ సీన్స్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ఈ చిత్రం కంప్లీట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు. ఇంకా ఈ చిత్రంలో మలయాళ నటి సంగీర్ధన విపిన్, సీనియర్ నటుడు నాజర్, శత్రు, శ్రీమాన్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. రా అండ్ రస్టిక్‌గా సినిమా ఉండనుంది.

# 'కృష్ణ' కాంబో రిపీట్.. మాస్ కి పండుగే




కొన్ని సినిమాలను ప్రేక్షకులు అంత ఈజీగా మర్చిపోరు. అలా మర్చిపోలేని రవితేజ సినిమాల్లో 'కృష్ణ' ఒకటి అనడంలో సందేహం లేదు. రవితేజ లోని మాస్ యాంగిల్ ను ఎంత వరకు చూపించవచ్చో అంత వరకు చూపించిన దర్శకుడు వివి వినాయక్ ఆ సినిమా తో సూపర్ హిట్ ని అందుకున్నాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన కృష్ణ మూవీ ఓ మాస్ బ్లాక్ బస్టర్ గా అప్పట్లో నిలిచింది. రవితేజ, వినాయక్ కాంబోలో గతంలో మళ్లీ సినిమా రావాల్సి ఉన్నా కూడా ఇద్దరూ కూడా కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఉండటంతో కొత్త సినిమా కు ఛాన్స్ రాలేదు. వినాయక్ ఈ మధ్య కాలంలో దర్శకుడిగా పూర్తిగా విఫలం అయ్యాడు అంటూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఖైదీ నెం.150 సినిమా తర్వాత ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ విజయాన్ని అందుకోలేదు. వినాయక్ తాజా చిత్రం హిందీ 'ఛత్రపతి' మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా నమ్మకం వ్యక్తం చేశారు. కానీ ఆ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అన్నట్టు కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. ఆ సినిమా ఫలితం ఏంటో ఇప్పటికే తేలిపోయింది. ఇక వినాయక్ సినిమాలను వదిలేస్తాడేమో అని అంతా అనుకుంటున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడ్డా కూడా వినాయక్ కి ఇండస్ట్రీ లో మంచి పేరు ఉంది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు హీరో లు సిద్ధంగానే ఉంటారు. అయితే మంచి కథ ను పట్టడంలో వినాయక్ విఫలం అవుతున్నాడు. ఎట్టకేలకు ఓ మంచి కథ తో రవితేజ ను సంప్రదించడం.. ఆయన ఓకే చెప్పడం జరిగిపోయిందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రవితేజ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమా లు చేస్తున్నాడు. సినిమా ఫలితం తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్న రవితేజ తన ప్రస్తుత సినిమా లు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత అంటే వచ్చే ఏడాది లో వినాయక్ తో సినిమా ను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. రవితేజ వంటి మాస్ హీరో తో యాక్షన్ సినిమాల దర్శకుడు వినాయక్ కి మంచి ఛాన్స్ దక్కింది. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## అక్కడ జైలర్ ను క్రాస్ చేసిన "లియో"



స్టార్ హీరో విజయ్ టైటిల్ రోల్ లో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ లియో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా సూపర్ రెస్పాన్స్ తో దూసుకు పోతుంది. అయితే ఈ సినిమా ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ సాధించి, ప్రాఫిట్స్ లోకి అడుగు పెట్టగా, మరికొన్ని ప్రాంతాల్లో మునుపటి కోలీవుడ్ చిత్రాల రికార్డు లను బ్రేక్ చేస్తోంది. ఈ చిత్రం న్యూజిలాండ్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ యొక్క చివర బ్లాక్ బస్టర్ మూవీ అయిన జైలర్ చిత్రం ను క్రాస్ చేయడం జరిగింది. లియో మూవీ 2,01,148 న్యూజిలాండ్ డాలర్లను వసూలు చేయడం జరిగింది. 3 లక్షల డాలర్ల తో రోబో 2.0 టాప్ లో ఉంది. అయితే ఈ సినిమా ఇంకా లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో సంజయ్ దత్, అర్జున్, ప్రియా ఆనంద్, గౌతమ్ మీనన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అనిరుద్ రవి చందర్ ఈ సినిమాకి సంగీతం అందించారు.

## ఆ హిందీ సినిమాకు రాజుగారి అండ



షారుఖ్ ఖాన్ హీరోగా రాజ్ కుమార్ హిరాణీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ డుంకీ. ఈ సినిమాలో తాప్సి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే పఠాన్, జవాన్ సినిమాలతో రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ ని షారుఖ్ తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు డుంకీతో హ్యాట్రిక్ కొట్టాలనే ప్రయత్నంలో ఉన్నారు. అయితే డుంకీకి ఇప్పుడు సలార్ రూపంలో పెద్ద ప్రమాదం పొంచి ఉంది. డార్లింగ్ ప్రభాస్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తోన్న సలార్ మూవీ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. డుంకీ ఒక రోజు ముందుగా డిసెంబర్ 21న రిలీజ్ కానుంది. ఈ సినిమాని హిందీతో పాటు తెలుగు, తమిళ్ భాషలలో కూడా రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. బాహుబలి2 తర్వాత ప్రభాస్ కి సాలిడ్ సక్సెస్ అయితే ఇప్పటి వరకు రాలేదు. చేసిన మూడు సినిమాల లో రెండు డిజాస్టర్, సాహో మాత్రం ఎవరేజ్ అయ్యింది. అయితే సలార్ మాత్రం కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం తో ఉన్నారు. కేజీఎఫ్ చాప్టర్ 2 తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి రాబోతున్న మూవీ కావడంతో హైఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. దేశ వ్యాప్తంగా సలార్ మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. దీంతో డుంకీ ఎట్టి పరిస్థితిలో సలార్ మూవీని తట్టుకొని నిలబడలేదని అందరూ భావించారు. సలార్ మూవీని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. హిందీ సినిమాలకి నైజాంలో ఎక్కువ మార్కెట్ ఉంటుంది. ఇప్పుడు డుంకీ నైజాం రైట్స్ ని దిల్ రాజు సొంతం చేసుకున్నారని తెలుస్తోంది. దిల్ రాజు చేతిలో సినిమా పడితే కచ్చితంగా సాలిడ్ గా థియేటర్స్ డుంకీ మూవీకి దొరుకుతాయి. సలార్ సినిమాతో పోటీ పడటానికి ఛాన్స్ దొరుకుతుంది. రైట్స్ ఏ లెక్కల ప్రకారం దిల్ రాజు దక్కించుకున్నారు అనేది బయటకి తెలియదు కాని అతని చేతుల మీదుగా నైజాంలో రిలీజ్ కావడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. సలార్ కంటే ఒక రోజు ముందుగా డుంకీ రిలీజ్ అవుతోంది కాబట్టి ఓపెనింగ్స్ కి ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే డిసెంబర్ 22న సలార్ మూవీ హిట్ అయితే మాత్రం డుంకీ మూవీకి కలెక్షన్స్ పరంగా చాలా ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

## 104 కోట్లతో "భగవంత్ కేసరి"




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం కి విమర్శకుల నుండి ప్రసంశలు వస్తున్నాయి. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. ఇప్పటి వరకూ వరల్డ్ వైడ్ గా 104 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. ఆరు రోజుల్లోనే ఈ సినిమా 100 కోట్ల రూపాయల క్లబ్ లో చేరడం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో శ్రీ లీల, అర్జున్ రాంపాల్ లు కీలక పాత్రల్లో నటించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.